ప్రజాశక్తి

మంగళవారం 4 ఫిబ్రవరి 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

స్వమిత్వ ఎప్పటికి పూర్తయ్యేనో !

- నాలుగేళ్లుగా పది శాతం గ్రామాల్లోనే సర్వే
- తాజాగా నాలుగు గ్రామాల్లో

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

గ్రామాల్లోని ఇళ్లు, ఇళ్ల స్థలాల యజమానులకు ఖచ్చితమైన ఆస్తి హక్కు పత్రాలు అందించేందుకు చేపట్టిన స్వమిత్వ (సర్వే ఆఫ్ విలేజ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూవైజ్డ్ టెక్నాలజీ) సర్వే ఎప్పటికి పూర్తవుతుందో అర్థంకాని పరిస్థితి నెలకొంది. నాలుగేళ్లలో కృష్ణాజిల్లాలో కేవలం పదో వంతు గ్రామాల్లో మాత్రమే సర్వే పూర్తి చేశారు. తాజాగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మరో నాలుగు గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ చివరి నాటికి మరో 41 గ్రామాల్లో సర్వే పూర్తికి ప్రణాళికలు రూపొందించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

గ్రామ పంచాయతీల్లో వారసత్వంగా వస్తున్న ఆస్తులకు డాక్యుమెంట్లు లేక రిజిస్ట్రేషన్‌లు సమస్యగా మారింది. సొంత ఆస్తిని అవసరాలకు క్రయ విక్రయాలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే స్వమిత్వ సర్వేలో ఆయా గ్రామాల్లో ఆస్తి ఎవరి అనుభవంలో ఉందో గుర్తించి ఈ ప్రాపర్టీ రైట్ కార్డును అందించడానికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో సమిత్వ సర్వే నిర్వహిస్తున్నట్లు నాలుగేళ్ల నాడు 2021లో ప్రభుత్వం ప్రకటించింది. వ్యవసాయ భూముల రీ సర్వేలో భాగంగానే జిల్లాలోని 497 గ్రామ పంచాయతీల్లో పూర్తి స్థాయిలో డ్రోన్ ఫ్లయింగ్ నిర్వహించారు. డ్రోన్ ఫ్లయింగ్ తర్వాత (మిగతా 2లో)

విజయవాడ - హైదరాబాద్ మధ్య

నవ భారత్ రైళ్లు

- రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడి
- విజయవాడ డివిజన్ పరిధిలో 73 స్టేషన్లలో అభివృద్ధి పనులు : డిఆర్‌ఎం
- నాలుగేళ్లలో రాజధాని రైల్వే ప్రాజెక్టు పూర్తి

ప్రజాశక్తి -కృష్ణాప్రతినిధి

విజయవాడ - హైదరాబాద్ మధ్య నవభారత్ రైళ్లు నడపాలని నిర్ణయించినట్లు రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ తెలిపారు. ఢిల్లీలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కొత్త రాజధాని అమరావతికి ఒక ప్రాజెక్టు మంజూరు చేశామన్నారు. రైల్వే మంత్రి మీడియా సమావేశాన్ని డిఆర్‌ఎంలు వర్చువల్‌గా వీక్షించారు. ఈ సందర్భంగా విజయవాడ డిఆర్‌ఎం నరేంద్ర ఆనందరావు పాటిల్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో 73 స్టేషన్లను అభివద్ధి చేస్తున్నామన్నారు. గత ఏడాది అక్టోబర్ 24న కేంద్ర మంత్రివర్గం ఎపి రాష్ట్ర రాజధాని ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా ఎర్రుబాలెం నుండి గుంటూరు జిల్లా నంబూరు వరకు రాజధాని అమరావతి లైన్‌ను వచ్చే నాలుగేళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ రైల్వే లైనుకు సంబంధించిన భూ సమీకరణను త్వరగా పూర్తి చేయాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారని తెలిపారు. విజయవాడను అడ్వాన్స్‌డ్ స్టేషన్‌గా అభివద్ధి చేస్తామని పేర్కొన్నారు. విజయవాడ డివిజన్ స్థూల ఆదాయం 3.62 శాతం పెరిగిందని వెల్లడించారు. ఈ ఏడాది రూ.5వేల కోట్లకుపైగా స్థూల ఆదాయం సంపాదిస్తామని వెల్లడించారు. విజయవాడ రైల్వేస్టేషన్ ఆదాయం రూ.500 కోట్లు దాటిందన్నారు. రాజమండ్రి (మిగతా 2లో)

నందిగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

నేటికి వాయిదా

- అభ్యర్థి ఎంపికపై ఎంపి, ఎంఎల్ఎ మధ్య విభేదాలు
- చెరో అభ్యర్థిని తెరపైకి తేవడంతో సమస్య

ప్రజాశక్తి-నందిగామ

ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక మంగళవారానికి వాయిదా పడింది. కోరం లేకపోవడంతో ఎన్నికను వాయిదా వేశారు. టిడిపికి 13 మంది కౌన్సిలర్లు, వైసిపికి ఆరుగురు, జనసేనకు ఒక కౌన్సిలర్ ఉన్నారు. వైసిపికి చెందిన మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ వరలక్ష్మీ, వైస్ చైర్‌పర్సన్ మాడుగుల నాగరత్నం మరణించడంతో ఎన్నిక జరగాల్సి ఉంది. అయితే చైర్మన్ అభ్యర్థిపై టిడిపికి చెందిన నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మధ్య కోల్డ్‌వార్ సాగుతోంది. చైర్మన్ అభ్యర్థిగా వీరిద్దరూ వేర్వేరు పేర్లను తెరపైకి తేవడంతో ఆ పార్టీలో ఏకాభిప్రాయం కుదరలేదు. సోమవారం జరగాల్సిన చైర్మన్ ఎన్నికలకు టిడిపి కౌన్సిలర్లు గైర్హాజరైనారు. దీంతో ఎన్నికల అదికారి, నందిగామ ఆర్‌డిఒ బాలకష్ణ ఎన్నికను వాయిదా వేశారు. చైర్మన్ పదవికి టిడిపి నుండి నలుగురు కౌన్సిలర్లు పోటీ పడుతున్నారు. ముఖ్యంగా 8వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ శాఖమూరి స్వర్ణలత, 14వ వార్డు కౌన్సిలర్ కామసాని సత్యవతి పోటీ పడుతున్నారు. ఎంఎల్ఎ సౌమ్య.. సత్యవతిని, ఎంపి శివనాథ్... స్వర్ణలతను (మిగతా 2లో)

మాట్లాడుతున్న అరుణ్‌కుమార్

డమ్మీగా మారిన ఎంఎల్ఎ సౌమ్య

- నందిగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై ఎంఎల్‌సి అరుణ్‌కుమార్

ప్రజాశక్తి-నందిగామ: స్థానిక మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య అసమర్థతకు నిదర్శనంగా నిలుస్తోందని శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ టిడిపికి తగినంత సంఖ్యాబలం ఉండి కూడా చైర్మన్‌ను ఎంపిక చేసుకోలేక (మిగతా 2లో)

డ్రగ్స్‌కు దూరంగా ఉండండి : ఐజి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ (విజయవాడ)

ఉద్యోగ జీవితాన్ని, ఆరోగ్యాన్ని సర్వనాశనం చేసే మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని పోలీసు ఐజి (ఇన్ స్పెక్టర్ ఆఫ్ జనరల్, ఈగల్ వింగ్, ఎపి) ఎ.రవికృష్ణ అన్నారు. విజయవాడలోని పి.బి.సిద్ధార్థ కళాశాలలో సే నో టు డ్రగ్స్ పేరుతో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1985 నాటి మాదకద్రవ్యాల నిరోధక చట్టం కఠినంగా అమలవుతోందని, ఏ కారణంగానైనా విద్యార్థులు చట్టానికి చిక్కితే కనీసం 20 ఏళ్ల పాటు జైలుశిక్ష తప్పదని హెచ్చరించారు. డ్రగ్స్ అనుమానితుల సమాచారాన్ని 1972 హెల్ప్‌లైన్ నెంబరుకు అందించాలని కోరారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.నగేష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు జాగ్రత్తగా,

సదస్సులో మాట్లాడుతున్న ఐజి రవికృష్ణ

బాధ్యతగా మంచిపౌరులుగా ఉండాలన్నారు. నగర పోలీస్ కమిషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ మాదకద్రవ్యాల విష సంస్కృతికి యువత దూరంగా ఉండాలన్నారు. ఆంధ్రా ఒడిస్సా సరిహద్దు ప్రాంతాల్లో గతంలో పది వేల ఎకరాల్లో గంజాయి సాగయ్యేదని, డ్రోన్ల సాయంతో కట్టడి చేశామని, ఇప్పుడు 50 ఎకరాలకు పడిపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల, ఆంగ్ల అధ్యాపకులు డా.శ్రీలత, సిహెచ్.రాజేశ్వరి పాల్గొన్నారు.

కేవలం ఐదుగురే హాజరు

ఎన్నికల అధికారి బాలకృష్ణ

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా వేసినట్లు ఎన్నికల అధికారి, నందిగామ ఆర్‌డిఒ బాలకష్ణ తెలిపారు. స్థానిక బాబు జగ్జీవన్‌రామ్ హాలులో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఉదయం 10.30 గంటల నుండి ఎన్నిక పక్రియ ప్రారంభమైందని, మధ్యాహ్నం 12 గంటలైనా కౌన్సిల్ సమావేశ మందిరానికి మెజారిటీ కౌన్సిలర్లు హాజరు కాలేదని, కేవలం ఐదుగురు మాత్రమే హాజరయ్యారని, కనీసం కోరంకు అవసరమైన 9 మంది కౌన్సిలర్లు డా హాజరు కాకపోవడంతో నిబంధన ప్రకారం ఎన్నిక వాయిదా వేశామని తెలిపారు. మీడియా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రమణబాబు, నందిగామ ఎసిపి రమణబాబు పాల్గొన్నారు.

ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తున్న అధికారి బాలకృష్ణ

హైకోర్టు తీర్పు వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

కృష్ణా జిల్లా నందిగామ మున్సిపాల్టీలో ఖాళీగా ఉన్న 7, 11 వార్డులకు ఎన్నికలు జరిగాకే మున్సిపల్ చైర్మన్ పదవికి ఎన్నికలు నిర్వహించేలా అధికారులకు ఆదేశాలివ్వాలంటూ నాదెండ్ల హారిక వేసిన పిటిషన్‌ను జస్టిస్ సుజాత విచారించారు. న్యాయవాది వాదిస్తూ.. ఆ రెండు వార్డులకు ఎన్నికల్లో గెలుపొందిన వారికి కూడా చైర్మన్‌గా ఎన్నికయ్యే అవకాశం ఉండేలా చేయాలని కోరారు. దీనిపై కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ ప్రతివాదన చేస్తూ, కోరం ఉన్నప్పుడు మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించాలన్నారు. వాదనల తర్వాత హైకోర్టు తీర్పును వాయిదా వేసింది.

ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

ఎన్‌టిఆర్ జిల్లా డిఆర్ఒ లక్ష్మీనరసింహం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

ఎన్‌టిఆర్ జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయ శాఖల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.లక్ష్మీ నరసింహం కోరారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి సిఎస్‌ఎస్‌ఎన్ రెడ్డితో కలిసి ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై డిఆర్ఒ సమావేశం నిర్వహించారు. డిఆర్ఒ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఒకేషనల్, జనరల్ ప్రాక్టికల్ పరీక్షలు ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు 127 కేంద్రాల్లో జరుగుతాయని, అదేవిధంగా థియరీ పరీక్షలు మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు 103 కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు వివరించారు. థియరీ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నట్లు తెలిపారు. 41,295 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 39,564 మంది ద్వితీయ సంవత్సరం (మిగతా 2లో)

సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనరసింహం

మొదటిపేజీ తరువాయి

ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

విద్యార్థులు మొత్తం 80,859 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు వివరించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్లు, కస్టోడియన్ అధికారులను నియమించడం జరిగిందని, 27 స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్ష పత్రాలను స్టోరేజ్ పాయింట్ల నుంచి పరీక్షా కేంద్రాలకు తరలింపు మొదలు ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిఘా విషయంలో పోలీసు శాఖతో సమన్వయం అవసరమన్నారు. 20 కేంద్రాలకు ఒకటి చొప్పున ఫ్లయింగ్ స్క్వాడ్‌ల ఏర్పాటుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ ఎస్.సరళకుమారి, డీఈసీ సభ్యులు జి.ఝాన్సీ, డీఈవో యూవీ సుబ్బారావు, ఏపీఎస్ఆర్‌టీసీ అధికారి కె.సురేష్ కుమార్, పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ ఎం.నరసింహస్వామి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ షేక్ అమ్మద్ అలీ, విద్యుత్ శాఖ ఈఈ ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నవ భారత్ రైళ్లు

స్టేషన్ పున:నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో నెల్లూరు స్టేషన్ అభివద్ధి పూర్తవుతుందన్నారు. ఎపిలో ఎనిమిది వందే భారత్ రైళ్లు ఉన్నాయని, కొత్తగా 200 వందే భారత్ రైళ్లు రాబోతున్నాయని వెల్లడించారు. నమోభారత్ రైళ్లు దగ్గర స్టేషన్ల మధ్య తిరుగుతాయని చెప్పారు. అమత్ భారత్ రైళ్ల ద్వారా సామాన్యులకు ఆర్థిక వెసులుబాటు ఇవ్వడానికి నిర్ణయించామని తెలిపారు. వందే స్లీపర్ రైళ్ల టెస్టింగ్ జరుగుతోందన్నారు.

స్వమిత్వ ఎప్పటికి పూర్తయ్యేనో!

261 గ్రామ పంచాయతీలకు ఆర్థోరిక్టిపై ఇమేజ్ (ఓఆర్ఐ)లను రూపొందించారు. గ్రామ కంఠాల ఆర్థోరిక్టిపై ఇమేజ్‌లను విభజించి, గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వ్యాల్యుడిటీ పూర్తి చేసి గ్రామ సభలు నిర్వహించి వివాదాలు పరిష్కరించి చివరిగా 13 నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు మొత్తం గ్రామాల్లో 44 గ్రామాలకు మాత్రమే 13 నోటిఫికేషన్ విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తాజాగా గూడూరు మండలం ఐదుగుళ్లపల్లి, గన్నవరం మండలం తెంపల్లి, బాపులపాడు మండలం బండారుగూడెం, గుడివాడ మండలం రామన్నపూడి గ్రామాల్లో స్వమిత్వ సర్వే నిర్వహిస్తున్నారు. ప్రాథమికంగా ఈ గ్రామాల్లో సర్వే పూర్తయిన తర్వాత 41 గ్రామాల్లో సమిత్వ సర్వేను ఏప్రిల్ చివరి నాటికి పూర్తి చేయడానికి అధికార యంత్రాంగం ప్రణాళికలు రూపొందించింది. సమిత్వ సర్వేను పరిశీలిస్తే జిల్లాలో దీని పూర్తికి మరో రెండేళ్ల వరకు ఆగాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. అప్పటి వరకు అనుభవదారులు హక్కుల కోసం ఎదురు చూడకుండా ప్రత్యామ్నాయంగా వివాదాల్లేని గ్రామ కంఠం భూములను రిజిస్ట్రేషన్‌లు చేసుకునే అవకాశం కల్పించాలని పలువురు కోరుతున్నారు.

'పది'లో మెరుగైన ఫలితాలు సాధించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

ఎన్‌టిఆర్ జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సహాయ సాంఘిక సంక్షేమ, వసతి గృహ సంక్షేమ అధికారులు, ట్యూటర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. మార్చి 17 నుంచి పదో తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ప్రస్తుతం విద్యార్థుల అకడమిక్ సామర్థ్యం, పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణతకు తీసుకోవాల్సిన చర్యలు తదితరాలపై కలెక్టర్ మార్గనిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 95.2 శాతంగా నమోదైందని, ఈ ఏడాది 100 శాతం నమోదుకు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఎప్పటికప్పుడు అసెస్‌మెంట్ పరీక్షలు నిర్వహించి, విద్యార్థుల పురోగతిని విశ్లేషించాలన్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో ప్రత్యేక స్టడీ తరగతులు నిర్వహించాలని, సబ్జెక్టు పరంగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమ శాఖ సూపరింటెండెంట్లు ఎన్.సునీత, ఎ.ఆంజనేయులు పాల్గొన్నారు.

నేటికి వాయిదా

చైర్మన్ అభ్యర్థిగా ప్రతిపాదిస్తున్నారు. అంతేగాక ఎంపి కార్యాలయం నుండి స్వర్ణలతకు బి ఫారమ్ ఇచ్చారు. స్థానిక ఎంఎల్‌ఎ సౌమ్యను డమ్మీ చేస్తూ ఎంపి చిన్ని నందిగామ నియోజకవర్గంలో హవా సాగిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. మంగళవారం ఉదయం చైర్మన్ ఎన్నికకు జరగనుండడంతో టిడిపిలో సఖ్యత కుదురుతుందో లేదో వేచి చూడాల్సి ఉంది. మరోవైపు చనిపోయిన చైర్మన్, మున్సిపల్ చైర్మన్‌గా ఉంటూ చనిపోయిన ఇద్దరు కౌన్సిలర్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించకుండా చైర్మన్ ఎన్నిక ఎలా నిర్ణయిస్తారని వైసిపి వారు హైకోర్టు నుండి అధికారులకు నోటీసులు పంపారు.

డమ్మీగా మారిన ఎంఎల్‌ఎ సౌమ్య

టిడిపిలో చేర్చుకొని తమ సంఖ్యా బలం 13 మందిని ఎంఎల్‌ఎ సౌమ్య చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. టిడిపి గుర్తుపై గెలిచిన కౌన్సిలర్లు ఆరుగురేనన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. టిడిపి అధిష్టానం బి ఫారంపై చైర్మన్‌గా ఒక అభ్యర్థి పేరు రాసి పంపితే... అధిష్టానం నిర్ణయాన్ని వ్యతిరేకించి సొంత అజెండాతో వేరే అభ్యర్థిని చైర్మన్ చేయడం కోసం ఎంఎల్‌ఎ పావులు కదపడం అధిష్టానం ఆదేశాలను ఉల్లంఘించడమే కదాని పేర్కొన్నారు. టిడిపి అధిష్టానం ఎంఎల్‌ఎపై ఎటువంటి చర్యలు తీసుకుంటందో వేచిచూడాలన్నారు. తాము గత ఐదేళ్ల ఆత్మాభిమానంతో, సొంత నిర్ణయాలతో పరిపాలన సాగించామని తెలిపారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, గెలిచినా ఓడినా తాము ఎవరి కింద డమ్మీలాగా పని చేయలేదన్నారు. ఆత్మాభిమానంతో, సొంత నిర్ణయాలతో పనిచేసే ధైర్యం ఎంఎల్‌ఎ సౌమ్యకు ఉందా అని ప్రశ్నించారు. వైసిపి గుర్తుపై గెలిచిన కౌన్సిలర్లందరికీ విప్ జారీ చేశామని, విప్ ఉల్లంఘించి వేరే పార్టీకి ఓటు వేస్తే వారిని అనర్హులుగా ప్రకటించాలని కోర్టుకు వెళ్తామని తెలిపారు. రెండు రోజుల క్రితం నందిగామ వైసిపి 19వ వార్డు కౌన్సిలర్ మందా మరియమ్మ ఇంటిని జెసిబితో కూల్చివేసి ఆమెను బెదిరించి భయపెట్టి పార్టీకి రాజీనామా చేయించారని పేర్కొన్నారు. ఆమె నిర్మించిన ఇంటిని చైర్మన్ ఎంపికకు రెండు రోజుల ముందు కుల్చాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. మీడియా సమావేశంలో వైస్ చైర్మన్ కిరణ్, వైసిపి కౌన్సిలర్లు కట్టప్ప, ఓర్సు జ్వాల, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

అనుముల్లంక గ్రామపంచాయతీ

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, అనుముల్లంక గ్రామపంచాయతీకి 2025-26 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 04-2-2025 తేదీన ఉదయం 11-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు 11-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరం	వ్యక్తుల సేవలు	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా మోటార్లు ఆపరేటర్లు-1	ఒక వ్యక్తి	రూ.1000
2.	పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-1	ఒక వ్యక్తి	రూ.1000
3.	వీధి దీపాలు రిపేర్లు (ఎలక్ట్రీషియన్)-1	ఒక వ్యక్తి	రూ.1000

నోట్ : గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2025-26 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

సం॥ అత్తునూరి దీప్తి
గ్రామసర్పంచ్, అనుముల్లంక

సం॥ మరీదు హరి
పంచాయతీ కార్యదర్శి, అనుముల్లంక

వినగడప గ్రామపంచాయతీ

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, వినగడప గ్రామపంచాయతీకి 2025-26 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 04-02-2025 తేదీన మధ్యాహ్నం 3-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు 3-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరం	వ్యక్తుల సేవలు	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా మోటార్లు ఆపరేటర్లు-1	ఒక వ్యక్తి	రూ.1000
2.	పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-1	ఒక వ్యక్తి	రూ.1000
3.	వీధి దీపాలు రిపేర్లు (ఎలక్ట్రీషియన్)-1	ఒక వ్యక్తి	రూ.1000

నోట్ : గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2025-26 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

సం॥ చిమటా ఉమాదేవి
గ్రామసర్పంచ్, వినగడప

సం॥ బాణాల ధనేంద్రాచారి
పంచాయతీ కార్యదర్శి, వినగడప

అమ్మిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, అమ్మిరెడ్డిగూడెం గ్రామపంచాయతీకి 2025-26 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 04-2-2025 తేదీన మధ్యాహ్నం 02-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు 02-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరం	వ్యక్తుల సేవలు	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా మోటార్లు ఆపరేటర్లు-1	ఒక వ్యక్తి	రూ.1000
2.	పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-1	ఒక వ్యక్తి	రూ.1000
3.	వీధి దీపాలు రిపేర్లు (ఎలక్ట్రీషియన్)-1	ఒక వ్యక్తి	రూ.1000

నోట్ : గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2025-26 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

సం॥ బజ్జూరి చంద్రశేఖర్
గ్రామసర్పంచ్, అమ్మిరెడ్డిగూడెం

సం॥ మరీదు హరి
పంచాయతీ కార్యదర్శి,అమ్మిరెడ్డిగూడెం

సొబ్బాల గ్రామపంచాయతీ

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, సొబ్బాల గ్రామపంచాయతీకి 2025-26 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 04-02-2025 తేదీన మధ్యాహ్నం 2-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు 2-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరం	వ్యక్తుల సేవలు	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా మోటార్లు ఆపరేటర్లు-1	ఒక వ్యక్తి	రూ.1000
2.	పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-1	ఒక వ్యక్తి	రూ.1000
3.	వీధి దీపాలు రిపేర్లు (ఎలక్ట్రీషియన్)-1	ఒక వ్యక్తి	రూ.1000

నోట్ : గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2025-26 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

సం॥ ఉన్నం కృష్ణారావు
గ్రామసర్పంచ్, సొబ్బాల

సం॥ కొంగల అశోక్
పంచాయతీ కార్యదర్శి, సొబ్బాల

పెద్దకొమెర గ్రామపంచాయతీ

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, పెద్దకొమెర గ్రామపంచాయతీకి 2025-26 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 04-2-2025 తేదీన మధ్యాహ్నం 12-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు 12-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరం	వ్యక్తుల సేవలు	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా మోటార్లు ఆపరేటర్లు-2	ఇద్దరు వ్యక్తులు	రూ.1000
2.	పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-4	నలుగురు వ్యక్తులు	రూ.1000
3.	వీధి దీపాలు రిపేర్లు (ఎలక్ట్రీషియన్)-1	ఒక వ్యక్తి	రూ.1000

నోట్ : గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2025-26 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

సం॥ వేముల కస్తూరి
గ్రామసర్పంచ్, పెద్దకొమెర

సం॥ కొంగల అశోక్
పంచాయతీ కార్యదర్శి, పెద్దకొమెర

చింతలనర్వ గ్రామపంచాయతీ

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, చింతలనర్వ గ్రామపంచాయతీకి 2025-26 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 04-02-2025 తేదీన ఉదయం 11-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు 11-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరం	వ్యక్తుల సేవలు	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా మోటార్లు ఆపరేటర్లు-1	ఒక వ్యక్తి	రూ.1000
2.	పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-1	ఒక వ్యక్తి	రూ.1000
3.	వీధి దీపాలు రిపేర్లు (ఎలక్ట్రీషియన్)-1	ఒక వ్యక్తి	రూ.1000

నోట్ : గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2025-26 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

సం॥ మరీదు బజారు
గ్రామ ఉసర్పంచ్, చింతలనర్వ

సం॥ బాణాల ధనేంద్రాచారి
పంచాయతీ కార్యదర్శి, చింతలనర్వ

బైక్ ఢీకొని బాలుడు మృతి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని బొడ్డపాడు గ్రామంలో ద్విచక్ర వాహనం ఢీకొని బాలుడు మృతి చెందిన ఘటన సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నిమ్మగడ్డ కిషోర్ కుమారుడు నిమ్మగడ్డ గగన్ సాయి (3) తన పెదనాన్న ఇంటికి వెళ్లడానికి ఇంట్లో నుండి బయటకు వచ్చాడు. బొడ్డపాడు నుండి వల్లూరు పాలెం వెళుతున్న గ్లామర్ బైక్ పై ముగ్గురు మైనర్ బాలురు అతివేగంగా వస్తు రోడ్డుపై నడుచుకుని వెళ్తున్న గగన్ సాయిని ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. బాలుడు తండ్రి విజయవాడ ఆంధ్ర హాస్పిటల్ కు తీసుకుని వెళ్ళగా డాక్టర్లు పరీక్షించి గగన్ సాయి మృతి చెందాడని నిర్ధారించారు. బాలుడు తండ్రి కిషోర్ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అవినాష్ తెలిపారు. యాక్సిడెంట్ చేసిన బాలుడు 2023వ సంవత్సరంలో కూడా పంతగాని బేబీ రాజు అనే ట్రాక్టర్ డ్రైవర్ మరణానికి కూడా కారణమయ్యాడని తెలిపారు.

చిన్నారుల ఆధార్‌పై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఆధార్ నమోదు, తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేషన్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ సమావేశం (డిఎల్ఏఎంసి) కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్ చాంబర్లో నిర్వహించారు. సమావేశంలో ప్రధానంగా జిల్లాలో ఆధార్ నమోదు స్థితిని, ఆధార్ నమోదు కేంద్రాల పనితీరును, ధ్రువీకరణ పెండెన్సీని సమీక్షించారు. వయస్సు గ్రూపుల వారిగా ఆధార్ నమోదు ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ జీరో నుండి ఐదు సంవత్సరాల వయస్సు కలిగిన చిన్నారుల చైల్డ్ ఆధారపై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో 38 వేల వరకు పెండింగ్ ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయని అన్నారు. ఐదు సంవత్సరాలు పైబడిన, 15 నుండి 17 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువత తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేషన్ (మాండటరీ బయోమెట్రిక్ అప్డేషన్) చేసుకోవలసి ఉంటుందని అన్నారు. ఇందుకు ఇటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదన్నారు. ముఖ్యంగా దీనిపై కళాశాలలో అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రిలో పుట్టగానే పిల్లలకు ఆధార్ నమోదు పై దష్టి పెట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను, అంగన్వాడి కేంద్రాలలో రిజిస్టర్ అయిన వెంటనే తప్పనిసరిగా సర్టిఫికెట్ తెప్పించి ఆధార్ జనరేట్ చేయాల్సిన బాధ్యత మహిళా భివద్ధి శిశు సంక్షేమ శాఖ, గ్రామ వార్డు సచివాలయ అధికారులపై ఉందన్నారు. ఈ సమావేశంలో డిస్టిక్ లెవెల్ ఆధార్ మోనిటరింగ్ కమిటీ కన్వీనర్ కెఆర్సిసి డిప్యూటీ కలెక్టర్ బి. శ్రీదేవి, యు ఐ డి ఏ ఐ అసిస్టెంట్ మేనేజర్ జి గిరిధర్, ఎల్ డిఎం సి. రవీందర్ రెడ్డి, సిడిపిఓ కే. గ్లోరీ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

రోడ్డు ప్రమాదంలో టిడిపి నాయకుడు మృతి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి మాదలవారిగూడెంకు చెందిన కూచిపూడి సుబ్బయ్య (మాష్టారు) సోమవారం రామవరప్పాడు రింగ్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. పోస్టుమార్టం అనంతరం ఆయన మతదేహాన్ని స్వగ్రామం తరలించారు. ఈ వార్త తెలుసుకున్న గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు మాదల వారి గూడెం గ్రామానికి వెళ్లి సుబ్బయ్య పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సుబ్బయ్య పార్టీకి చేసిన సేవలు మరువలేనివని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని ఎంఎల్ఎ అన్నారు.

నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ యార్లగడ్డ

కనుమూరు గ్రామపంచాయతీ

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, కనుమూరు గ్రామపంచాయతీకి 2025-26 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 04-2-2025 తేదీన మధ్యాహ్నం 12-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు 12-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరం	వ్యక్తుల సేవలు	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా మోటార్లు ఆపరేటర్లు-1	ఒక వ్యక్తి	రూ.1000
2.	పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-2	ఇద్దరు వ్యక్తులు	రూ.1000
3.	వీధి దీపాలు రిపేర్లు (ఎలక్ట్రీషియన్)-1	ఒక వ్యక్తి	రూ.1000

నోట్ : గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2025-26 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

సం॥ మందా మారేశ్వరి
గ్రామసర్పంచ్, కనుమూరు

సం॥ మరీదు హరి
పంచాయతీ కార్యదర్శి, కనుమూరు

ఆలయంలో చోరీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి పూరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఆలయం ప్రధాన ద్వారం తాళాలు పగలగొట్టి ఆలయంలోని రూ లక్ష 50 వేలు ఖరీదు చేసే వెండి మకర తోరణం వెండి కిరీటాన్ని అపహరించినట్లు తెలిపారు. సోమవారం ఉదయం అర్చకులు యధా విధిగా ఆలయానికి రాగా ఆలయంలో ప్రధాన ద్వారం తాళాలు పగలగొట్టి ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు రంగంలోకి దిగి బాడ్ స్క్వాడ్ క్లూస్ టీమ్ అని కూడా రప్పించి దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదు చేసి సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ యువకుమార్, ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

చోరీకి గురైన ఆలయాన్ని పరిశీలిస్తున్న డిఎస్‌పి విద్యాశ్రీ

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటులో ఉద్రిక్తత

ప్రజాశక్తి-కంకిపాడు : మండలంలోని నెప్పల్లిలో ఎస్సీ కాలనీ ముఖద్వారం వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో ఇరువర్గాలు మధ్య వివాదం చోటుచేసుకుంది. స్థానికంగా కాలనీకు అనుకుని నివాసం ఉండే ముస్లిం కుటుంబాలు తమకు చెందిన స్థలంలో విగ్రహం పెడుతున్నారంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. వారు వాగ్వివాదంకు దిగటంతో ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో భారీగా పోలీసు బలగాలు అక్కడకు చేరుకొన్నాయి. ఇరువర్గాలతో డీఎస్పీ శ్రీనివాసరావు, తహశీల్దార్ భావన్నారాయణ చర్చలు జరిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ స్థలం ఎవరికి చెందినది కాదని, గవర్న మెంట్ పోరంబోకు స్థలంగా నిర్ధారించి ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో ప్రారంభోత్సవం తర్వాత చేసుకోవాలని ఆయన సూచించారు.

మేడూరు గ్రామపంచాయతీ

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, మేడూరు గ్రామపంచాయతీకి 2025-26 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 04-02-2025 తేదీన మధ్యాహ్నం 2-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు మధ్యాహ్నం 2-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరం	వ్యక్తుల సేవలు	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా మోటార్లు ఆపరేటర్లు-1	ఒక వ్యక్తి	రూ.1000
2.	పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-1	ఒక వ్యక్తి	రూ.1000
3.	వీధి దీపాలు రిపేర్లు (ఎలక్ట్రీషియన్)-1	ఒక వ్యక్తి	రూ.1000

నోట్ : గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2025-26 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

సం॥ గుండ్ల లక్ష్మి
గ్రామసర్పంచ్, మేడూరు

సం॥ బాణాల ధనేంద్రాచారి
పంచాయతీ కార్యదర్శి, మేడూరు

రాజవరం గ్రామపంచాయతీ

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, రాజవరం గ్రామపంచాయతీకి 2025-26 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 04-2-2025 తేదీన ఉదయం 11-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు 12-00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరం	వ్యక్తుల సేవలు	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా మోటార్లు ఆపరేటర్లు-1	ఒక వ్యక్తి	రూ.1000
2.	పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-2	ఇద్దరు వ్యక్తులు	రూ.1000

నోట్ : గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2025-26 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

సం॥ చెన్నుపాటి నరసింహారావు
గ్రామసర్పంచ్, రాజవరం

సం॥ కొంగల అశోక్
పంచాయతీ కార్యదర్శి, రాజవరం

సత్యాలపాడు గ్రామపంచాయతీ

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, సత్యాలపాడు గ్రామపంచాయతీకి 2025-26 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది.04-02-2025 తేదీన మధ్యాహ్నం 12-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు 12-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరం	వ్యక్తుల సేవలు	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా మోటార్లు ఆపరేటర్లు-1	ఒక వ్యక్తి	రూ.1000
2.	పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-1	ఒక వ్యక్తి	రూ.1000
3.	వీధి దీపాలు రిపేర్లు (ఎలక్ట్రీషియన్)-1	ఒక వ్యక్తి	రూ.1000

నోట్ : గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2025-26 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

సం॥ వెన్నపూస గోవర్ధనరెడ్డి
గ్రామసర్పంచ్, సత్యాలపాడు

సం॥ బాణాల ధనేంద్రాచారి
పంచాయతీ కార్యదర్శి, సత్యాలపాడు

గోసవీడు గ్రామపంచాయతీ

టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, గోసవీడు గ్రామపంచాయతీకి 2025-26 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 04-2-2025 తేదీన మధ్యాహ్నం 3-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు 3-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరం	వ్యక్తుల సేవలు	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా మోటార్లు ఆపరేటర్లు-1	ఒక వ్యక్తి	రూ.1000
2.	పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-1	ఒక వ్యక్తి	రూ.1000
3.	వీధి దీపాలు రిపేర్లు (ఎలక్ట్రీషియన్)-1	ఒక వ్యక్తి	రూ.1000

నోట్ : గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2025-26 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

సం॥ కందిమళ్ళ ప్రశాంత్
గ్రామసర్పంచ్, గోసవీడు

సం॥ మరీదు హరి
పంచాయతీ కార్యదర్శి, గోసవీడు

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE, MACHILIPATNAM
O.S. No. 3 / 2024

Between :
Devanaboyina Satish Kumar .... Plaintiff
Vs
Velaga Chandra Sekhar ... Defendant

To :
Velaga Chandra Sekhar, S/o. Lal Mohan Rao, R/o D.No. 12-315, Rustumbada, Machilipatnam, Krishna District.

పై నెంబరు ఓ.యస్. 3/2024 రున నోటీసులు అమలు నిమిత్తం ది. 28-2-2025వ తేదీకి వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గం.లకు హాజరై పై నెంబరున తమరి యొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల పై నెంబరున మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి వుత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 28-2-2025

మచిలీపట్నం.
ది.03-02-2025

ఇట్లు
పేర్ని సురేష్‌బాబు
న్యాయవాది
మచిలీపట్నం.
సెల్ : **93464 22969**

లూర్ధుమాత మహోత్సవాలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మరియమాత తనను ఆశ్రయిస్తున్న భక్తుల మన్ననలను ఆలకిస్తూ కల్పవల్లిగా నిత్యం నీరాజనాలు అందుకొంటుందని విశాఖపట్నం (వైజాగ్) అగ్రపీఠం, కత్తిపూడి విచారణకర్తలు ఫాదర్ చిటికెల రాజకుమార్ అన్నారు. గుణదల లూర్ధుమాత మహోత్సవాల నవదిన ప్రార్ధనలలో భాగంగా సోమవారం సాయంత్రం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వాక్యోపదేశం చేస్తూ ప్రతి సమయంలో మరియతల్లి మన రక్షణ తల్లిగా ఉంటుందని అన్నారు. విజయవాడ కతోలిక పీఠం మోన్సిన్యోర్ రెవ.ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ రెవ. ఫాదర్ యేలేటి విలియం జయరాజు మాట్లాడుతూ ఈ నెల 9 నుండి జరిగే గుణదల లూర్ధుమాత మహోత్సవాలకు బిషప్ గ్రాసి హైస్కూల్ ప్రాంగణంలో ఉత్సవాల కార్యక్రమాలను యాత్రికులు తిలకించే విధంగా చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. అంతకుముందు పుణ్యక్షేత్రం ప్రధాన దేవాలయం నుండి ఫాదర్ చిటికెల రాజకుమార్, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, రెక్టర్ యేలేటి జయరాజు స్వామి, ఎడ్యుకేషన్ డస్క్ డైరెక్టర్ ఫాదర్ కొలకాని మరియన్న, ఎస్‌ఎస్‌ఐ డైరెక్టర్ ఫాదర్ సునీల్ రాజు తదితర గురువులు వందలాది మంది యాత్రికుల నడుమ "దివ్యసత్ప్రసాద మండపంతో" కొండపై లూర్ధుమాత వద్దకు చేరుకొని, అనంతరం "సమిష్టి దివ్యపూజ నిర్వహించారు. పూజానంతరం కతోలిక యాత్రికులకు దివ్యసత్ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వికర్ జనరల్ రెవ. ఫాదర్ మేశపాం గాబ్రియేలు సాదర్ కె.జోసఫ్ సాదర్లోట సుసీల్, షాపర్ జాన్ పీటల్ పాదర్ కుమార్ రాజు తదితర గురువులు, కన్యాస్త్రీలు, భక్తులు పాల్గొన్నారు.

పాటల పోటీల్లో పొన్నవరం విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలోని పొన్నవరం ఏకత్వ పాఠశాల విద్యార్థికి రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది. సుమధుర స్వరం, వినసొంపైన గానంతో ప్రేక్షకుల మదిని దోచుకున్న ఏకత్వ పాఠశాల విద్యార్థులు గుంటూరు విజ్ఞాన్ యూనివర్సిటీలో రాష్ట్రస్థాయి బాలోత్సవ వేదికపై విజేతలుగా నిలిచారని ప్రధానోపాధ్యాయులు అడపా నాగ సూర్యవతి తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో చర్విత్ సాయి తృతీయ స్థానంలో నిలిచాడని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వ పాఠశాలలో సోమవారం ఉదయం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ అమరనేని సింధూర పాల్గొని పాటల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా సింధూర మాట్లాడుతూ తమ పాఠశాలలోని విద్యార్థులు ఆట పాటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొని విజేతలుగా నిలవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా సంగీత అధ్యాపకులు తేరా రాహుల్ ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భీమలి పోలీసుల వేధింపుల నుంచి రక్షించండి : బాధితురాలు

ప్రజాశక్తి - భవానీపురం : కుటుంబ గొడవల నేపథ్యంలో తమ కోడలు కేసు పెట్టడంతో భీమిలి పోలీసులు వేధింపులకు గురిచేస్తున్నారని ఓ మహిళ విలేకరులకు తెలిపింది. నెల్లూరు జిల్లా ప్రాంతానికి చెందిన బుట్ట యామినితో తన కుమారుడికి వివాహం జరిపిన నాటి నుండి తన కుమారుడిని తీవ్రంగా వేధిస్తూ వేరే కాపురం పెట్టాలని ఇబ్బందులు పెడుతున్నారని సోమవారం అక్రమాని సూర్యకుమారి భవానీపురంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్నాళ్లుగా తాము తమ కోడలు పెడుతున్న చిత్రహింసలు, తిరిగి తమ పైన దిశ కేసు పెట్టి వేధించారని ఆవేదన చెందారు. నెల్లూరు జిల్లా కలిగిరి ప్రాంతంలో తమ వియ్యంకుడు మరణిస్తే ఇప్పుడు ఆ మరణానికి తమ కుటుంబమే బాధ్యత వహించాలని తమనీ భీమలి పోలీసులు వేధిస్తున్న తీరు అమానుషమన్నారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి, డీజీపీకి కలిసి తమ ఆవేదనను వివరిస్తామని తెలిపారు.

కృష్ణా జలాల పైపులైన్ పనులను వేగవంతం చేయండి

ఎన్‌టిఆర్ కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఎ.కొండూరు మండలంలోని కిడ్నీ వ్యాధి ప్రభావిత 38 గ్రామాల ప్రజలకు శాశ్వత ప్రాతిపదికన సురక్షిత కృష్ణా జలాలను మార్చి నాటికి అందించేలా తాగునీటి సరఫరా పనులు వేగవంతం చేస్తున్నామని, కిడ్నీ వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు వ్యాధి బారిన పడిన రోగులకు ప్రత్యేక వైద్య సహాయం అందించి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ తెలిపారు. సోమవారం సాయంత్రం ఎ.కొండూరులో పర్యటించి జలజీవన్ మిషన్ కింద జరుగుతున్న పైపులైన్ పనులను పరిశీలించి వేగవంతం చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. తిరువూరు ఆర్‌డిఒ కె.మాధురి గ్రామాల్లో జరుగుతున్న పైపులైన్ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్చి నెలాఖరుకు మండలంలోని ఆరు గ్రామాలకు స్వచ్ఛమైన కృష్ణాజిల్లాలను అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ విద్యాసాగర్, డిఇ రాఘవేంద్ర, జలజీవన్ ప్రాజెక్టు ఎఇ దయానంద్, ఎఇ లక్ష్మి, ఎఇ షేక్ టిప్పు సుల్తాన్, ఆర్‌ఐ దివ్య ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జల్జీవన్ ప్రాజెక్టు మ్యాప్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావును గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణా - గుంటూరు జిల్లాల పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి కె.ఎస్ లక్ష్మణరావును గెలిపించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు, రూరల్ మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ నెల 27 న జరగనున్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజా, కార్మిక, కర్షక, చిరుద్యోగుల గొంతుక పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ విజయవాడ రూరల్ మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావు, వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 50 ఏళ్లుగా ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యల పక్షాన ఎన్నో పోరాటాలు చేసినట్లు తెలిపారు. లక్ష్మణరావు గెలుపు కోరుతూ సచివాలయాలు, విద్యాసంస్థలు, డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించామని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్, పెన్షనర్, నిరుద్యోగ, వివిధ రంగాలు, సాధారణ ప్రజల హక్కుల కోసం నిరంతరం పనిచేశారని తెలిపారు. ప్రభుత్వ రంగాన్ని, కార్మికుల హక్కులు కాపాడేందుకు శాసన మండలిలో ఉద్యమాల గొంతుకగా పని చేయడంతో పాటు వివిధ సంఘాలు చేసే పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారని తెలిపారు. ప్రజాసంఘాలు చేస్తున్న పోరాటాలకు మద్దతు ఇస్తూనే శాసన మండలిలో సమస్యల పరిష్కారానికి చొరవ చూపారని అన్నారు. జిఒ నెం.117 రద్దు కోసం, పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం ఉపాధ్యాయ సంఘాలు చేసిన నిరాహార దీక్షల్లో, పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్న చరిత్ర పిడిఎఫ్ ఎంఎల్‌సిలకు ఉందని తెలిపారు. భవిష్యత్ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం కోసం, రాజ్యాంగ విలువలను రక్షించడం కోసం పిడిఎఫ్ ఎంఎల్‌సిలను గెలిపించుకోవలసిన అవసరముందని తెలిపారు. పిడిఎఫ్ ఎంఎల్‌సిగా, వివిధ సంఘాలు మద్దతుతో పోటీ చేస్తున్న కె.ఎస్.లక్ష్మణరావును ప్రథమ ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని వారు కోరారు.

ప్రచారంలో పాల్గొన్న సోమేశ్వరరావు, వెంకటేశ్వరరావు

5న పిబి సిద్ధార్థలో రసాయన శాస్త్ర వేడుక

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : స్వర్ణోత్సవాల సందర్భంగా పి.బి. సిద్ధార్థ కళాశాలలో విద్యార్థుల మధ్య పోటీతత్వం కోసం రసాయన శాస్త్ర వేడుకను ఈ నెల 5వ తేదీ సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలిపారు. కళాశాలలోని సెమినార్ హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రసాయన శాస్త్ర వేడుకకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ మాట్లాడుతూ, పి.బి. సిద్ధార్థ కళాశాల (1975–2025) స్వర్ణోత్సవాల సందర్భంగా, ముంబయిలోని అసోసియేషన్ ఆఫ్ కెమిస్ట్రీ టీచర్స్‌తో కలిసి విద్యార్థుల అసోసియేషన్ ఆఫ్ కెమికల్ సైన్స్ ఆధ్వర్యంలో గ్రాండ్ అకడమిక్ ఈవెంట్ నిర్వహిస్తోందన్నారు. విజయవాడ పరిసర ప్రాంతాల నుంచి 15 కళాశాలల నుండి సుమారు 200 మంది పీజీ, యూజీ, ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో అధ్యయన భావన, సృజనాత్మకత, సమస్యల పరిష్కారం, నైపుణ్యాలను పెంపొందించడం వంటి అంశాలకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఆయా పోటీలకు సంబంధించి విభిన్న విభాగాల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు, ధృవీకరణ పత్రాలు అందజేస్తామన్నారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.టి.ఎస్.ఆర్.కె. ప్రసాదరావు మాట్లాడుతూ ముఖ్యంగా ఈ కార్యక్రమం భవిష్యత్తు శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తల కోసం ప్రేరణాత్మక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. మనోరంజని, రసాయన శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ టి.ఎన్. వి.ఎస్.సత్యదేవ్, ఎం.డేవిడ్‌రాజు, ఇ.నాగార్జునబాబు, డాక్టర్ డి.శ్రీలక్ష్మి, డాక్టర్ ఎ.రామారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రోచర్ విడుదల చేస్తున్న యాజమాన్యం, విద్యార్థులు

చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీవిద్యాంజలి హైస్కూల్లో వసంత పంచమి అక్షరాభ్యాస వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా వించిపేట, వన్‌టౌన్‌లో గల శ్రీవిద్యాంజలి హైస్కూల్లో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు తెలిపారు. ప్రతీ సంవత్సరం ఈ సరస్వతీ పూజ కార్యక్రమం 25సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దాదాపు 60 మంది తల్లిదండ్రులు పాల్గొని వారి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పాల్గొన్న చిన్నారులకు పలక, బలపం, బ్యాగ్ ఉచితంగా ఆకుల శ్రీనివాసరావు చేతులమీదుగా అందించినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.జస్వంత్ బాబు, వై.బాబూరావు, ఎస్‌కె ఖాదర్ బాషా, మేక కృష్ణ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

గంపలగూడెం : మండలంలోని ఊటుకూరు గ్రామంలో ఉన్న సిద్ధార్థ విద్యాలయంలో సోమవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ చెరుకూరు కృష్ణారావు తెలిపారు. వసంత పంచమి వేడుకలు పురస్కరించుకొని 22 మంది చిన్నారులకు ఈ అక్షరాభ్యాసం చేశారు. **జగ్గయ్యపేట :** విజ్ఞాన్ స్కూల్‌లో సోమవారం స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణంలోని 22వ వార్డు 2వ అంగన్వాడీ కేంద్రంలో శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ పిల్లలకు పలకను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ వాసవి సేవా సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.

అన్నదానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : బెజవాడ వెంకటరమణ 3వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సోమవారం పట్టణంలో అన్న క్యాంటీన్‌లో అన్న ప్రసాద వితరణ చేశారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, పిల్లి మాణిక్యరావు, దొంతు చిన్న, శ్రీరాం చిన్నబాబు, నెట్టెం శివరామ్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, తదితరులు పాల్గొని అన్నప్రసాద వితరణ చేశారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - కంచికచర్ల : జాతీయ రహదారి డివైడర్‌లో మొక్కలకు నీళ్లు పెట్టే వాహనాన్ని వెనుక నుంచి సిమెంటు లారీ ఢీకొన్న ఘటనలో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన మండలంలోని పేరకలపాడు సమీపంలో పెద్ద కాలువ కట్ట వద్ద జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం విజయవాడ నుండి జగ్గయ్యపేట వైపు వెళ్తున్న సిమెంటు లారీ పెద కాలువ కట్ట సమీపంలోకి రాగానే నేషనల్ హైవేకు చెందిన నీళ్ల ట్యాంకరును వెనుక నుండి ఢీ కొట్టింది. ఈఘటనలో లారీ నడుపుతున్న సూర్యాపేట జిల్లా మునగాల మండలం నరసన్నగూడెంకి చెందిన పెద్ది నాగార్జున అనే డ్రైవర్ తీవ్రంగా గాయ పడ్డాడు. ప్రమాదంలో సిమెంటు లారీ క్యాబిన్ నుజ్జు నుజ్జు కాగా డ్రైవర్ నాగార్జున క్యాబిన్‌లో ఇరుక్కుని ఆర్తనాదాలు చేశాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నాగార్జునను రక్షించి అంబులెన్స్‌లో విజయ వాడ తరలించారు. ట్రాఫిక్‌ను పోలీసులు క్రమబద్ధీ కరించారు. జరిగిన సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బోనగిరి రాజు తెలిపారు.

మునేటిలో వ్యక్తి మృతదేహం

ప్రజాశక్తి - కంచికచర్ల : కీసర పరిధిలో మునేటిలో తేలియాడుతూ ఒక మృతదేహం లభ్యమైంది. పోలీసుల కథనం మేరకు గుంటూరు జిల్లా క్రోసూరుకు చెందిన నల్లమోతు తిరుపతయ్య (25) కొన్ని నెలలుగా కీసర గ్రామంలో నివాసం ఉంటున్నాడు. తాగుడుకు బానిసైన తిరుపతయ్య మూడు రోజుల క్రితం మద్యం సేవించి మత్తులో జోగుతూ ఇంటి నుండి బయటకు వెళ్లాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు మునేటిలో మృతదేహాన్ని బయటకు తీసి తిరుపతయ్యదిగా గుర్తించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎస్‌సి, ఎస్‌టి కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

- కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఎస్సీ ఎస్టీ కేసుల సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) హాలులో జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావుతో కలిసి జిల్లా విజిలెన్స్ పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో పౌర హక్కుల రక్షణ, అట్రాసిటీ నివారణ చట్టం, మాన్యువల్ స్కావెంజింగ్ చట్టాల అమలు తీరును ఆయన కమిటీ సభ్యులతో చర్చించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ కేసుల వివరాలు, బాధితులకు తక్షణ పరిహారం అందజేత, మాన్యువల్ స్కావెంజింగ్ చేస్తున్న వారి సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ క్రమంలో ఆయన జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి ఎన్ని చార్జిషీట్లు ఫైల్ చేశారు, కేసులను ఫైల్ చేయడంలో జాప్యానికి గల కారణాలు, ఇప్పటివరకు అట్రాసిటీ బాధితులకు నష్టపరిహారం ఎంత అందించ చారని ఆయన డివిజన్ వారీగా సమీక్షించారు. కేసుల పరిష్కారం కోసం సబ్ డివిజన్ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా సమీక్షించాలని ఆయన పోలీస్ అధికారులకు సూచించారు. అదేవిధంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల పరిధిలో మాన్యువల్ స్కావెంజర్ల సంక్షేమ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు తక్షణ న్యాయం చేసేలా పోలీసు, రెవెన్యూ శాఖలు సమన్వయంతో సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన వారికి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్వో కే చంద్రశేఖర రావు, మచిలీపట్నం, అవనిగడ్డ, గుడివాడ, గన్నవరం డీఎస్పీలు సిహెచ్ రాజా, విద్య శ్రీ, ధీరజ్ వినీల్, సిహెచ్ శ్రీనివాసరావు, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు షేక్ షాహిద్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాల అధ్యాపకుడి ప్రతిభ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ కళాశాల అధ్యాపకుడు ఎస్ కే నాగుల్ మీరావలి జనవరి 30వ తేదీ నుండి ఫిబ్రవరి 1వ తేదీ వరకు విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల గుంటూరులో జరిగిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొని విజయం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు సోమవారం తెలిపారు. ఈ సదస్సులో కొబ్బరి చెట్టు వేళ్లను మూర్ఛవ్యాధికి ఉపయోగించడంపై ఓరల్ ప్రజెంటేషన్ అందించి మూడో స్థానంలో నిలిచారు. విజయం సాధించిన అధ్యాపకుడికి మెమెంటో, ప్రశంసా పత్రం బహుకరించి ప్రోత్సహించారు. విజయం సాధించిన అధ్యాపకుడిని కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు డాక్టర్. ఎస్కే అమీనాబీ, డాక్టర్ పి. రవీష , డాక్టర్ టీ ప్రశాంతి, డాక్టర్ టి బాలకృష్ణ, బి సత్య శ్రీ, టి శ్రావణి, వి ఎల్ వినోద్ కుమార్, డాక్టర్ ఏ సాయిదాత్రి, డాక్టర్ వి రజని, కే పరిమళ తదితరులు అభినందనలు తెలిపారు.

జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ డికే బాలాజీ జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. 2025 సంవత్సరాన్ని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ సహకార సంవత్సరం (ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కోపరేటివ్)గా ప్రకటించిన నేపథ్యంలో 'సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయి' (కోపరేటివ్స్ బిల్డ్ ఎ బెటర్ వరల్డ్) అనే థీమ్‌తో ముందుకు వెళుతున్నట్లు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కలెక్టర్కు వివరించారు. దీనిపై ప్రతినెల చేపట్టవలసిన కార్యక్రమాల వివరాలు తయారు చేసి జిల్లా కలెక్టర్ ఆమోదం పొందారు. అదే విధంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పిఎసిఎస్) కంప్యూటరీకరణ, పెట్రోల్ బంకుల నిర్వహణ, ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్రాల నిర్వహణ, మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్స్ (ఎంపీఎఫ్సీ) గోదాముల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి ఫణి కుమార్, జిల్లా వ్యవసాయ అధికారిణి ఎన్ పద్మావతి, పౌరసరఫరాల సంస్థ అధికారిణి వి పార్వతి, కేడీసీసీ బ్యాంక్ సీఈవో శ్యామ్ మనోహర్, జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న దేవాంగులు

శ్మశాన వాటిక అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి-చల్లపల్లి : మన కోసం మనం ట్రస్ట్ ద్వారా చల్లపల్లి గ్రామాన్ని స్వచ్ఛ సుందరంగా తీర్చిదిద్దడం తోపాటు చల్లపల్లి హిందూ శ్మశాన వాటిక అభివృద్ధికి కృషి చేస్తున్న డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్ – డాక్టర్ టి.పద్మావతి దంపతుల కృషి అభినందనీయమని చల్లపల్లి దేవాంగ సోదరులు అన్నారు. చల్లపల్లిలోని 120 కుటుంబాల దేవాంగులు హిందూ శ్మశానం అభివృద్ధికి స్వచ్ఛందంగా సేకరించిన విరాళాలు రూ.రెండు లక్షల 85 వేల నగదును చల్లపల్లి పద్మావతి హాస్పిటల్లో డాక్టర్ డి.ఆర్.కె ప్రసాద్–డాక్టర్ టి.పద్మావతి దంపతులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా దేవాంగులు మాట్లాడుతూ తరతరాలుగా అభివృద్ధికి నోచుకోని చల్లపల్లి హిందూ శ్మశాన వాటికను డాక్టర్ డి.ఆర్.కె ప్రసాద్ – డాక్టర్ టి.పద్మావతి ఆధ్వర్యంలో అభివృద్ధికి బాటలు వేయడం చాలా సంతోషదాయకమన్నారు.

వీరమ్మ తిరునాళ్లు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

- ఉయ్యూరు ఆర్‌డిఒ హెలా షారోన్

ప్రజాశక్తి-ఉయ్యూరు : వీరమ్మ తిరనాళ్లలో ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా ముగిసేలా ఆలయ కమిటీ, అధికారులు చర్యలు తీసుకోవాలని ఉయ్యూరు ఆర్డీవో హెలా షారోన్ అన్నారు. ఈనెల 8నుంచి వీరమ్మ తిరునాళ్ల ప్రారంభం కానున్న నేపథ్యంలో సోమవారం ఆలయ ప్రాంగణాన్ని తహసీల్దార్ సురేష్ కుమార్, ఎండీవో శేషగిరి రావు ఇతర అధికారులతో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ, అధికారుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎటు వంటి అసౌకర్యం కలుగకుండా క్యూలైన్లు, లైటింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీరు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటుచేయాలని , తిరునాళ్లకు ఆలయ కమిటీ పూర్తి బాధ్యత వహించాలని, ఏవైనా లోటు పాట్లు జరిగితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. నగరపంచాయతీ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఎస్సై విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

పలుచోట్ల సామూహిక అక్షరాభ్యాసాలు

కోడూరులో...

మోపిదేవిలో...

ప్రజాశక్తి-కోడూరు : కోడూరులోని జీవీ అకాడమీ స్కూల్లో సోమవారం సామూహిక అక్షరాభ్యాసాలు, సరస్వతి పూజ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవి అకాడమీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ వసంత పంచమి సందర్భంగా స్కూల్ చైర్మన్ వెంపటి గోపీచంద్ చేతుల మీదగా సామూహిక అక్షరాభ్యాసాలు కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం పదవ తరగతి విద్యార్థుల కోసం సరస్వతీ పూజ మహోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు బ్రాంచ్ హెడ్ రమా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానానికి పోటెత్తిన భక్తులు

ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవిలో భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయానికి వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం చేయించుకోవడానికి భక్తులు పోటెత్తారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అక్షరాభ్యాసాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తమ చిన్నారులతో తరలివచ్చిన తల్లిదండ్రుల చేత బుద్ధ ఫణి కుమార్ శర్మ సాంప్రదాయబద్ధంగా భక్తి శ్రద్ధలతో వేదమంత్రాల నడుమ అక్షరాభ్యాసాలు చేయించారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి వసంత పంచమి గడియలు రావడంతో ఆదివారం మధ్యాహ్నం నుంచే అక్షరాభ్యాసం చేయించుకోవడానికి భక్తులు వచ్చినట్లు దాసరి శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు. అక్షరాభ్యాసం చేయించుకోవడానికి వచ్చిన భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణమండపం వద్ద ఆలయం తరుపున ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. అక్షరాభ్యాసం అనంతరం భక్తులు ఆలయానికి తరలివచ్చి, నాగపుట్టలో పాలు పోసి, స్వామివారిని దర్శించుకున్నారు.

మినుము సాగులో అధికంగా మందులు వాడొద్దు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం, బల్లిపర్రు గ్రామంలో మినుము, మొక్కజొన్న పంటలను సోమవారం సినియర్ శాస్త్రవేత్త డాక్టర్ డి. సుధారాణి పరిశీలించారు. మినుము పంటలో పురుగు మందులను విచక్షణ రహితంగా వాడవద్దని రైతులకు తెలిపారు. పురుగు మందులను అధిక మోతాదులో వినియోగించటం వలన అనేక అనర్థాలు కలుగుతాయని తెలిపారు. ఈ విధంగా వాడటం వలన నేల క్షీణించి, మొక్క పెరుగుదల నశించటం జరుగుతుందని తెలిపారు. బూడిద తెగులు గుర్తించారు. వీటికి ఏసీఫెట్, కాంటఫ్ వాడుకోవాలని తెలిపారు. పచ్చిరొట్ట పైరులను వేసు కోవటం వలన భూ సారం పెరుగుతుందని, విత్తన వేసేముందు విత్తన శుద్ధి చేయాలనీ, ఇడోక్లామైడ్ 600 ఎఫ్. ఎస్ 1కేజీ చల్లాలని రైతుకు సూచించారు, పైరు లేత దశలో వేపనూనెను వాడుకోవాలనీ తెలుపారు. గన్నవరం ఏ.ఓ రజినీ, వీఏఏ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మినుము ను పరిశీస్తున్న సుధారాణి

మహిళలకు వరం 'భీమాసఖి'

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యం తో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం భీమాసఖి అని జీవిత బీమా సంస్థ డెవలప్మెంట్ అధికారి మోహనరావు విశదీకరించారు. సోమవారం కృష్ణా విశ్వవిద్యాలయం లో భీమాసఖి పథకంపై విద్యార్థినులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచం లోనే 40 కోట్ల బీమా పాలసీ లు గల ఏకైక సంస్థ జీవిత బీమా సంస్థ అన్నారు. నేడు గంటకు ఆరు కోట్ల రూపాయలు చొప్పున కేంద్రానికి ఆదాయం తెచ్చిపెడుతున్న సంస్థ ఎల్‌ఐసియే అన్నారు. మహిళ లకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే భీమాసఖి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎన్ ఉష, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సినీనటుడు సోనుసూద్‌కు అభినందన

సోనుసూద్‌తో గన్నవరం ఎంఎల్ఎ యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం : ప్రముఖ సినీనటుడు సోనుసూద్ ను ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావును మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్ర బాబును కలిసి రాష్ట్రానికి నాలుగు అంబులెన్స్ లను అందించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో హైదారాబాద్ వెళ్లేందుకు గన్నవరం విమానాశ్రయం కు చేరుకున్న సోను సూద్ ఎమ్మెల్యే యార్లగడ్డను కలిశారు. ఈ సందర్భంగా సోనుసూద్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే యార్లగడ్డ అభినందించారు. ఇటు సినిమాల్లో రాణిస్తూ అటు సేవా సేవా కార్యక్రమాలు చేయడం పట్ల అభినందనలు తెలియజేశారు.

కేన్సర్ బాధితురాలికి చేయూత

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలోని జయంతి గ్రామంలో కేన్సర్ బారిన పడిన బాధితురాలికి మహిమ ఫౌండేషన్ చేయూతనిచ్చింది. ఫౌండేషన్ టీమ్ అక్కడికి చేరుకుని ఐదు సంవత్సరాలుగా కేన్సర్‌తో బాధపడుతున్న నేలపట్ల సుశీల అనే మహిళకు మందుల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఫౌండేషన్ నిర్వాహకులు సురేష్ మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికి, దీన స్థితిలో ఉన్నవారికి సహాయం చేయాలనే ఈ మహిమ ఫౌండేషన్ ను లక్ష్యం గా ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మందా శివాజీ, ఐలపోగు పుల్లారావు, నేలపట్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగి మృతి

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలోని అమ్మిరెడ్డిగూడెం గ్రామ సచివాల యంలో ఎంఎల్‌హెచ్‌పి (సచివాలయ ఉద్యోగి)గా విధులు నిర్వహిస్తున్న నవ్య (23) మృతి చెందారు. పెనుగంచిప్రోలు మండలం సుబ్బయ్య గూడెం గ్రామ నివాసిగా సచివాలయ ఉద్యోగులు తెలిపారు. నవ్య గత వారం రోజులుగా జ్వరంతో బాధపడుతూ, విజయవాడ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతిచెందారు. నవ్య మృతి పట్ల గంపలగూడెం మండల సచివాలయ ఉద్యోగులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఎల్‌ఇడి స్ట్రీట్ లైట్లు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని బూదవాడ గ్రామానికి రాంకో సిమెంట్స్ యాజ మాన్యం సిఎస్ఆర్ నిధుల ద్వారా సుమారు రూ.96వేల విలువైన ఎల్‌ఇడి వీధి దీపాలను గ్రామ అభివృద్ధి కమిటీకి అందచేశారు. గ్రామాల అభివృద్ధికి తమ సహకారం ఎల్లపుడూ ఉంటుందని రాంకో సిమెంట్స్ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ శ్రీవాత్సవ తెలిపారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్కిల్, జగ్గయ్యపేట వారికి రూ.1.12 లక్షలు విలువ చేసే రెండు కంప్యూటర్ సిస్టమ్స్‌ను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాంకో సిమెంట్స్ సీనియర్ జిఎం (అకౌంట్స్, అడ్మిన్) ఫరూక్ మొహమ్మద్, జిఎం (మైన్స్) జానీ రెడ్డి, సీనియర్ డిజిఎం (మానవ వనరుల విభాగం) ఎం.రామకృష్ణ సాయి, సీనియర్ మేనేజర్ (సెక్యూరిటీ విభాగం) కె.శివాజీ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్కిల్ జగ్గయ్యపేట పి.వెంకటేశ్వర్లు, బూదవాడ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు బాలాజీ పాల్గొన్నారు.

శ్రీ శ్రీనివాస రైస్ ట్రేడర్స్ ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలో మఠం బజార్, గాలి మిషన్ రోడ్డు, ముజీమ్ కాంప్లెక్స్ పక్కన జగ్గయ్యపేట పట్టణానికి చెందిన తూమాటి వెంకన్నకు చెందిన నూతన శ్రీ శ్రీనివాస రైస్ ట్రేడర్స్‌ను ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్ ప్రారంభించారు. మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ టిడిపి అధ్యక్షులు మేక వెంక టేశ్వర్లు, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, నియోజ కవర్గ బిసి మహిళ అధ్యక్షురాలు కె.రామలక్ష్మి, పాల్గొన్నారు.

నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : స్థానిక వైసిపి కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్ అధ్యక్షతన వివిధ నూతన కమిటీ విభాగాల నియామకం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ కష్టపడి పని చేయండి రానున్న రోజుల్లో మంచి అవకాశం వస్తాయని, అంకితభావంతో కలిసికట్టుగా మనందరం సమిష్టిగా పనిచేయాలని కార్యకర్తలను కోరారు

అక్రమంగా రేషన్ తరలిస్తున్న వ్యాన్ స్వాధీనం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం పల్లగిరి గ్రామ శివారు మూల మలుపు వద్ద పోలీసులకు అందిన సమాచారం మేరకు అక్రమంగా రేషన్ రవాణా చేస్తున్న రేషన్ బియ్యం నెంబర్ ప్లేట్ లేని వ్యాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యం 50 కేజీల టిక్కీలు 10 బస్తాలు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులకు పోలీసులు అప్పగించారు. వాహన డ్రైవర్ పరారీలో ఉన్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేమ వివాహానికి సహకరించిన వ్యక్తి హత్యకు కుట్ర

- సూత్రధారి పెళ్లి కుమార్తె తండ్రి - భగ్నం చేసిన పోలీసులు

- నలుగురు నిందితుల అరెస్టు - కోడికత్తులు స్వాధీనం

ప్రజాశక్తి- నందిగామ : ప్రేమ వివాహానికి సహకరించిన వ్యక్తిని హత్య చేసేందుకు పన్నిన కుట్రను నందిగామ పోలీసులు భగ్నం చేశారు. స్థానిక ఎసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎసిపి తిలక్ వెల్లడించిన వివరాల ప్రకారం... నందిగామ మండలం ఐతవరంనకు చెందిన మొవ్వ వీర్రాజు, ఎ.కొండూరు మండలం కొండూరు గ్రామానికి చెందిన రమ్యశ్రీ 14 నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరి ప్రేమ వివాహానికి సహకరించిన వీర్రాజు సమీప బంధువు మొవ్వ గోపిపై రమ్యశ్రీ తండ్రి కోలా నరసింహారావు కక్ష పెంచుకున్నాడు. హత్య చేయించాలని నిర్ణయించుకున్నాడు. ఇందుకుగాను హైదరాబాద్‌కు చెందిన పాలంపల్లి విజయ్ కుమార్‌తో డీల్ కుదుర్చుకున్నాడు. దీనిలో భాగంగా విజయ్ కుమార్‌కు సుపారీ కింద లక్ష రూపాయల నగదు, కారును రమ్యశ్రీ తండ్రి నరసింహారావు ఇచ్చాడు. ఈ నేపథ్యంలో సంక్రాంతి పండుగ రోజును మొవ్వ గోపిని హత్యచేసేందుకు ఐతవరంలో విజయ్ కుమార్ ముఠా రెక్కీ నిర్వహించింది. ఇది విఫలం కావడంతో ఫిబ్రవరి 2వ తేదీన మరోసారి రెక్కీ నిర్వహించింది. నందిగామ మయూరి టాకీస్ సెంటర్లో విజయకుమార్ ముఠా అనుమానాస్పదంగా సంచరిస్తుండడంతో పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. విజయ్ కుమార్‌తో పాటు మరో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి నాలుగు కోడికత్తులను, బైక్‌ను, రూ.2 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి రిమాండ్ విధించారు. మీడియా సమావేశంలో నందిగామ సిఐ వైవిఎల్ నాయుడు, రూరల్ సిఐ చవాన్, ఎస్ఐలు పాల్గొన్నారు.

వివరాలు తెలుపుతున్న పోలీసులు

కేంద్ర బడ్జెట్‌పై సిపిఎం నిరసన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలను అడియాసలు చేసిందని సిపిఎం సీనియర్ నాయకులు కాకనబోయిన లింగారావు అన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొండిచేయి చూపిందని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా లింగారావు మాట్లాడుతూ రైల్వే జోన్, ఎన్ఐటి, ఐఐటి వంటి వాటికి సరైన కేటాయింపులు లేవని, రాజధాని నిర్మాణానికి బడ్జెట్లో సరైన కేటాయింపులు లేవని, స్టీల్ ప్లాంట్‌కు గతేడాది 8622 కోట్లు కేటాయిస్తే ప్రస్తుత బడ్జెట్లో 3295 కోట్లే కేటాయించడం దారుణమన్నారు. ప్రాజెక్టులకు బడ్జెట్‌లో కేటాయింపులు అరకొరగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం ఏపీకి బడ్జెట్‌లో ద్రోహం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దాసరి నాగేశ్వరరావు, వివి.రాంప్రసాద్, రావెళ్ళ శేషు, కోట కృష్ణ కోటా, రవికుమార్, కాకనబోయిన వెంకటేశ్వరరావు, షేక్ బడే మియా, రామకష్ణ, మేరా సాహెబ్, భాస్కర్ పాల్గొన్నారు.

మహిళా పోలీసులకు సమన్యాయం చేయాలి

ప్రజాశక్తి - తిరువూరు : తాము ఉద్యోగంలో చేరిన నాటి నుండి తోటి ఉద్యోగులతో, అధికారులతో అనేక రకాల అవమానాలు పడుతున్నామని మహిళా పోలీస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు మల్లెల విజయలక్ష్మి అవేదన వ్యక్తం చేశారు. 2019 నోటిఫికేషన్‌లో క్యాటగిరీ వన్ ఎగ్జామ్‌లో రిక్రూట్ అయినప్పటికీ మహిళా పోలీసులకు సరైన జాబ్‌చార్ట్ లేకపోవడం, నిర్దిష్టమైన లైన్ డిపార్ట్మెంట్ లేకపోవడంతో పంచాయతీ రాజ్, మున్సిపల్, హోమ్ డిపార్ట్‌మెంట్, రెవెన్యూ శాఖలలోనే కాకుండా ఇతర రంగాల్లో ఒకేసారి అనేక రకాల పనులను చేయిస్తున్నారని అందోళన వ్యక్తం చేశారు. టార్గెట్ ఇచ్చి అన్ని సర్వేలు రీచ్ అవ్వకపోతే షోకాజ్ నోటీసులు ఇస్తామంటూ కొన్నిచోట్ల అధికారులు బెదిరిస్తున్న సంఘటనలను సచివాలయాల మహిళా పోలీసులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. తమకు అన్ని రకాల పనులు చెబుతూ చివరకు మహిళా పోలీసులకు ఏంపని లేదంటూ కొంతమంది అధికారులు తోటి ఉద్యోగస్తుల ముందే దుర్భాషలాడిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. అందరు సచివాలయం ఉద్యోగస్తులకు వర్తించే ఉత్తర్వులు మహిళా పోలీసులకు వర్తించకపోవడం బాధాకరమన్నారు. జీఎస్ డబ్ల్యూఎస్ నుండి వచ్చిన ఉత్తర్వులను జిల్లా పోలీస్ కార్యాలయంలో అంగీకరించరటం లేదన్నారు. హోం శాఖ నుండి వస్తేనే వర్తిస్తాయని చెబుతున్నారని తెలిపారు. ఇఎల్ ఎస్, సరెండర్ లీవులు ఎన్‌క్యాష్ చేసుకోవడానికి ఇప్పటికి డిజిపి ఆఫీస్‌లో పలుసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ కోర్టు కేసు వంకచూపుతూ డిజిపి ఆఫీస్ నుంచి ఎటువంటి ప్రొసీడింగ్స్ ఇవ్వటం లేదని ఆమె అవేదన వ్యక్తం చేశారు. ఐదు సంవత్స రాలుగా అత్యధికంగా నలిగిపోయిన ఉద్యోగులు ఎవరైనా ఉన్నారు అంటే అది మహిళా పోలీసు లేనని విజయలక్ష్మి చెప్పారు. కనీసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహి ళా పక్షపాతిగా మా యొక్క సమస్యకు పరిష్కా రం చూపుతారని ఆశతో ఉన్న మాకు మల్టీప ర్పస్ అనే విధానాన్ని తెరమీదకి తీసుకొచ్చి ఊ హించని షాక్ ఇచ్చారని ఆమె తీవ్ర అవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం మల్టీపర్పస్, హేతుబద్ధీకర ణపై పునరాలోచన చేసి మహిళా పోలీసుల కోసం ఒక ప్రత్యేక కమిటీ వేసి ఒక నిర్దిష్టమైన లైన్ డిపార్ట్‌మెంట్, ప్రమోషన్ ఛానల్ కల్పిస్తూ మహిళా పోలీసులకు మంచి భవిష్యత్తు అందించి సమన్యాయం చేయాలని ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఏర్పాటు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండల పరిధిలో గల గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులుగా (1-6) పని చేస్తున్న వారు నూతనంగా కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల మేరకు సోమవారం రెడ్డిగూడెం మండల పరిషత్ సభామందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా మద్దులపర్వ గ్రామ కార్యదర్శి - 2 ఎం.వెంకటేశ్వరరావు, అధ్యక్షులుగా కూనపరాజుపర్వ గ్రామ కార్యదర్శి - 2 యం. భాస్కరరావు, ప్రధాన కార్యదర్శిగా అన్నేరావుపేట - గ్రామ కార్యదర్శి-5 బి లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షులుగా నాగులూరు గ్రామ కార్యదర్శి -2 డి బి పుష్మశ్రీ, శ్రీరాంపురం గ్రామ కార్యదర్శి - 5 కె రాజేష్, మద్దులపర్వ గ్రామ కార్యదర్శి - 6 ఎస్ కె ఖరీఫ్, కోశాధికారిగా కుదప గ్రామ కార్యదర్శి - 6 ఎస్ కె ఇంజిమాంమ్, ప్రచురణ కార్యదర్శిగా కుదప గ్రామ కార్యదర్శి - 2 కె.టి.రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

దోమల మందు పిచికారీ

ప్రజాశక్తి - విసన్నపేట : విస్సన్నపేట స్థానిక బస్టాండ్ సెంటర్‌లో సోమవారం దోమల నివారణకు దోమల మందును పిచికారి చేశారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల దృష్ట్యా అందులోనూ అధిక దోమలు పెరగటం వల్ల ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా నివారణ చర్యల్లో భాగంగా నూతన పిచికారీ యంత్రాలను రెండింటిని కొని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇంటింటికి దోమల మందు పిచికారీ చేయించినట్లు ఇఒ కె.హరికృష్ణ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ చిన్న రాట్నాలు పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విస్సన్నపేట మండల సమావేశం వాయిదా

ప్రజాశక్తి - విస్సన్నపేట : సోమవారం నిర్వహించాల్సిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రజా ప్రతినిధులు గైర్హాజరైనందుకు ఎంపిడిఒ చిన్నరాట్నాలు వాయిదా వేసినట్లు తెలిపారు. ఎంపిపి పిల్లి మెర్సీ వనజాక్షి రాజేష్ మాట్లాడుతూ ప్రజలచే ఎన్నిక కాబడి ప్రజా సమస్యలను పరిశీలించి పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు సమావేశానికి గైర్హాజరు కావడం పట్ల వారికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదని భావించాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణి, మండల వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - గంపలగూడెం : గంపలగూడెం-తోటమూలలో ఉన్న సాన్ జోస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఇటీవల పాఠశాల స్థాయిలో రెండో తరగతి నుండి పదో తరగతి వరకు సైన్స్ ఎగ్జిబిషన్ జరిగింది. ఇందులో ముగ్గురిని విజేతలుగా యాజమాన్యం ప్రకటించింది. విజేతలకు ఫైనాన్స్ వ్యాపారులు అత్తునూరి వనరసింహారెడ్డి, గొర్ల నరసింహారెడ్డి బహుమతులు అందజేశారు. అందులో 60 మందికి ప్రత్యేక బహుమతులు సైతం అందజేసినట్లు తెలిపారు. పాఠశాల యాజమాన్యం యధావిధిగా ఆ ముగ్గురి విజేతలకు అదనంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బిన్నీ సిస్టర్‌తో పాటు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బహుమతులందుకున్న విద్యార్థులతో యాజమాన్యం

సబ్ జోన్ ఆటల పోటీల్లో

ఓవరాల్ ఛాంప్ ఉయ్యూరు జడ్‌పి స్కూల్

ఓవరాల్ చాంపియన్ సాధించిన ఉయ్యూరు జడ్పీస్కూల్ విద్యార్థులు

ప్రతిభ చాటిన పమిడిముక్కల మండలం అగ్నిపర్రు విద్యార్థులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : పెనమలూరు నియోజకవర్గ స్థాయి 84వ బాలిలక గ్రిగ్ మెమోరియల్ ఆటల పోటీల్లో ఉయ్యూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విదార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనపర చి ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించారు. ఇటీవల ఈడుపుగల్లు, ఆకునూరులో జరిగిన సబ్ జోన్ పోటీల్లో సీనియర్ బాలుర విభాగం వాలీబాల్, కబడ్డీ ప్రథమ, సాఫ్ట్ బాల్ ద్వి తీయ స్థానం కైవసం చేసుకున్నారు. జానియర్ బాలుర విభాగం సాఫ్ట్బాల్ ప్రథమ, వాలీబాల్, త్రోబాల్, షటిల్లో లో ద్వితీయ స్థానం సాధించారు. సీని యర్ బాలికల విభా గం త్రోబాల్, సాఫ్ట్ బాల్ , బాల్బ్యాండ్మింటన్ ద్వితీయ స్థానం సాధించారు. జూనియర్ బాలికల విభాగం త్రోబాల్ ప్రథమ, సాఫ్ట్బాల్, బాల్ బ్యాట్మెంటైన్ ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈసందర్భంగా పాఠశాలలో సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఓవం కాల్ చాంపియన్ సాధించిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యా యులు జీవీ రమణ, జీఆర్ఎం లాల్ ను ఇన్చార్జ్ హెచ్ఎం పి శ్రీనివాసరావు, స్టాఫ్ సె క్రటరీ కె నాగకుమారి, ఉపాధ్యాయులు అభినందించారు.

అగ్నిపర్రు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పమిడిముక్కల : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ కనపర్చడం అభినందనీయమని అగ్నిపర్రు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫణి కుమార్ అన్నారు. సబ్ జోన్ పోటీల్లో కబడ్డీ రన్నర్లుగా నిలిచిన అగ్నిపర్రు పాఠశాల విద్యార్థులను ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందిం చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లా డుతూ విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయులు లేకపో యినా మంచి విజయం సాధించారని కొనియాడారు.

తెన్నేరు, పొద్దుటూరు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రతిభ

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు సబ్ జోన్ క్రీడా పోటీలలో తెన్నేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తమకీడా ప్రతిభను చాటి తెన్నేరు గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తీసుకుని వచ్చారని ప్రధానో పాధ్యాయులు జి. రోజ్ మేరీ అన్నారు. జూనియర్ బాలుర విభాగంలో బాల్ బ్యాడ్మింటన్, ఖో ఖోలలో మొదటి స్థానం సాధించారు.అలాగే జూనియర్ బాలికల విభాగంలో బాల్ బ్యాడ్మింటన్ షటిల్ విభాగంలో మొదటి స్థానం సాధించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను, ,క్రీడాకారులకు శిక్షణను ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మిరియాల సాయికుమార్ ను అభినందించారు. రాబోయే రోజుల్లో క్రీడలకు గ్రామం నుంచి దాతల సహకారంతో మరింత సహకారం అందిస్తామని ఎస్ఎంసి చైర్మన్ నాగబాబు అన్నారు. అలాగే పొద్దుటూరు హై స్కూల్ విద్యార్థినులు కూడా సీనియర్స్ విభాగంలో వాలీబాల్, షటిల్ లలో ప్రథమ స్థానం, కబడ్డీలో ద్వితీయ స్థానం, జూనియర్స్ విభాగంలో వాలీబాల్, షటిల్లో ప్రథమ స్థానం సాధించారు. విద్యార్థులను పాఠశాల ప్రధానో పాధ్యాయిని అరుణకుమారి, ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ అభినందించారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గుడ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు ఆదేశాల మేరకు మచిలీపట్నం మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వాసా వేంకటేశ్వరరావు సోమవారం శ్రీ బాలాజీ విద్యాలయంలో విద్యార్థులకు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, చెడు ఆకర్షణలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమ నిబంధనలు వంటి అంశాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బాలురు, బాలికలు సామాజిక అనిశ్చిత పరిస్థితుల గురించి, వ్యక్తిగత భద్రత, ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమాలు వంటి విషయాలను తప్పకుండా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. మంచి స్పర్శ, చెడు స్పర్శ గురించి పిల్లలకు వివరంగా వివరించి పిల్లలు తమ శరీర భద్రతకు సంబంధించిన అంశాలను గుర్తించగలిగేలా అవగాహన కల్పించారు. ఏదైనా చెడు స్పర్శ కు సంబంధించిన సంఘటన ఎదురైనపుడు వెంటనే తల్లిదండ్రులు, గురువులకు చెప్పాలని సూచించారు.చెడు ఆకర్షణలు, మాయ మాటలకు దూరంగా ఉండాలని, పోక్సో చట్టం ప్రకారం 18 ఏళ్ల లోపు పిల్లలపై దాడులకు కఠినమైన శిక్షలు ఉంటాయని వివరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112, 1098 (బాలల హెల్ప్‌లైన్) వంటి సేవలను వినియోగించుకోవాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, శక్తి టీమ్ సభ్యులు, స్కూల్ టీచర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చెరువులో గుర్రపు డెక్క తొలగింపు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలం లోని తాడిచర్ల గ్రామంలో గత మూడు రోజులుగా శరవేగంగా జరుగుతున్న మంచినీటి చెరువు గుర్రపు డెక్క, తూడు డు తొలగింపు చేస్తున్నట్లు సర్పంచ్ లక్ష్మి రాణి తెలిపారు. మండలంలోని శేరీరగ్గు మిల్లి పంచాయతీ శివారు తాడిచర్ల గ్రామంలో మంచినిటి చెరువు తూడుతో నిండిపోయి నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ సర్పంచ్ జన్ను లక్ష్మీరాణి పంచాయతీ నిధులతో గుర్రపు డెక్కతొలగింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

అభిరామ్‌కు పలువురు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఆదివారం మధ్యాహ్నం మోపిదేవి నుండి ఇంటికి వస్తూ పులిగడ్డ చౌరస్తా వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయిన సంఘటనలో రెండవ వార్డుకు చెందిన కోసూరు అభిరాం మృతిచెందగా సోమవారం మృతదేహాన్ని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదే విధంగా పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ తన మిత్ర బందంతో కలిసి వెళ్లి అభిరాం భౌతికయాన్ని సందర్శించి పూలదండలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అభిరామ్ తండ్రి కష్ణను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదేవిధంగా వైసీపీ యువనేత బడే గౌతమ్ కూడా అభిరాం భౌతికకాయాన్ని సందర్శించి పూలదండలు వేసి నివాళులర్పించారు.

కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న సింహాద్రి రమేష్

ఎన్నికల కోడ్ అమలుకు నోడల్ అధికారుల నియామకం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : శాసనమండలి పట్టభద్రుల నియోజవర్గానికి (ఎంఎల్‌సి) ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల కమిషన్ సూచనల మేరకు జిల్లాలో ఎన్నికల కోడ్ అమలు చేసేందుకు నోడల్ అధికారులను నియమిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియను సక్రమంగా, పకడ్బంధీగా, సజావుగా నిర్వహించేందుకు, ప్రవర్తన నియమావళిని కట్టుధిట్టంగా అమలు చేసేందుకు ఆదేశాలను జారీ చేశారు. ఎంసిసి అమలుకు జిల్లా స్థాయి నోడల్ అధికారిగా జెడ్‌పి సిఈఓ సిహెచ్. కన్నమ్మ నాయుడు నియమితులయ్యారు. ఆయన జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును పర్య వేక్షిస్తారు. ఫిర్యాదులను స్వీకరించి చర్యలు చేపడతారు. ఎంపిడిఓల ద్వారా మండల స్థాయిలో మోడల్ కోడ్‌ను అమలు చేస్తారు. నగరపాలక సంస్థ, నగర పంచాయతీలలో ఆయా మున్సిపల్ కమిషనర్లు మోడల్ కోడ్ అమలు, పర్యవేక్షణకు నియమించారు. దీనిలో భాగంగా మచిలీపట్నంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్. వివిఎస్ బాపిరాజు, గుడివాడలో మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాసరావు, పెడనలో మున్సిపల్ కమిషనర్ ఎం. గోపాలరావు, తాడిగడపలో మున్సిపల్ కమిషనర్ పి. భవాని ప్రసాద్, ఉయ్యూరులో ఉయ్యూరు నగర పంచాయతీ కమిషనర్ పి. వెంకటేశ్వర్లు, నియమితులయ్యారు. జిల్లాలో ఎన్నికల కోడ్‌ను పటిష్టంగా అమలు చేసేందుకు, ప్రవర్తనా నియమావళిని పర్యవేక్షణకు నియమించిన అధికారులు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తేదీ నుండి ఎంసిసి ఉల్లంఘనపై నమోదయ్యే కేసులు, తీసుకున్న చర్యల నివేదికలను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ అలాగే అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి దష్టికి తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : ఎస్‌సి వర్గీకరణ త్వరతగతిన జరగాలని ఈ నెల 7 న హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో నిర్వహించ నున్న లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ (గోడపత్రిక)ను మచిలీపట్నం లోని స్థానిక మల్కాపట్నం గుప్తా సెంటట్ లో డా.బాబు జాగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద సోమవారం ఆవిష్కరించారు. మంద కృష్ణమాదిగ సారథ్యంలో జరగబోయే ఈ కార్యక్రమం లో ప్రతి ఒక మాదిగ బిడ్డ డప్పుతో హైదరాబాద్ కదలి రావాలని, గినిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్ చేరువుగా ఉన్న చరిత్ర సష్టించ భోయో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్‌పి కృష్ణా జిల్లా నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా ఉద్యోగ సంఘ నాయకులు కొమ్ము ప్రసాద్,సిదిలా జయరాజ్ మాదిగ, కొక్కిలిగడ్డ నవీన్ మాదిగ,మాజీ కౌన్సిలర్ కొక్కిలిగడ్డ శరత్ కుమార్, బేతపూడి రవి,ఉడుముల్ల బుజ్జి మట్ట గోపాల కష్ణ మాదిగ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పాఠశాలల విలీనం అవాస్తవం : ఎంఇఒ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కొన్ని పాఠశాల లను విలీనం చేస్తున్నారన్న పత్రికల్లో వచ్చిన కథనాలు వాస్తవం కాదని ఎంఈఓ 1,2లు జి జగన్మోహనరావు, జి గోపాలరావు ఒక ప్రకటనలో ఖండించారు. అంబేద్కర్ నగర్ పాఠశాల ఎత్తివేస్తున్నారని విషయానికి సంబంధించి అవాస్తవమని పాఠశాల ఎత్తివేయడం అనేది మండలంలో ఎక్కడ జరగట్లేదని, దీనికి సంబంధించి ఎవరు కూడా అపోహ చందాల్సిన అవసరం లేదని అన్నారు. సోమవారం అక్కడ ఉన్నటువంటి విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన కల్పించి వారిలో ఉన్నటువంటి అపోహలను తొలగించినట్లు తెలిపారు. దీనిపై ఎటువంటి సందేహం ఎవరికీ లేదన్నారు.

మహిళా వైద్యులకు సత్కారం

ప్రజాశక్తి-ఉయ్యూరు : జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని గండిగుంట సీహెచ్సీలో మహిళా వైద్యులను ఎంపీడీవో జీవిస్వి శేషగిరిరావు సోమవారం ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మహిళా వైద్యులు తేజశ్విని, నాగ స్వరూప, రోహిణిలకు శాలు వాలు కప్పి పుష్పగుచ్ఛాలు అంద చేశారు. ఏఓ శివశంకరరావు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ భూముల మార్కెట్ విలువ పెంపు

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో ఉన్న వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ విలువ కనీసం 23 లక్షల రూపాయలకు పాలకులు పెంచారు. గ్రామంలో ఇళ్ళ స్థలాలకు పనికివచ్చే వ్యవసాయ భూములకు కనీసం మార్కెట్ విలువ ఎకరానికి 30 లక్షల రూపాయలుగా నిర్ణయించారు. రంగన్నగూడెం గ్రామ ప్రజా ప్రతినిధులు కోరిన విధంగా రంగన్నగూడెంలో వ్యవసాయ భూముల మార్కెట్ విలువ పెంచటానికి కషి చేసిన గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావుగారికి, రాష్ట్ర ప్రభుత్వానికి రంగన్నగూడెం గ్రామ ప్రజా ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దీనిపై ఆళ్ళ వెంకట గోపాలకష్ణారావు మాట్లాడుతూ కానుమోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో క్రయవిక్రయాలకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధిక ఫీజులు వసూలు చేసే విషయాన్ని కష్ణాజిల్లా స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ జిల్లా రిజిస్ట్రార్ ఎమ్.ఎస్.జి.కె మూర్తి దష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. త్వరలోనే సబ్ రిజిస్ట్రార్, లబ్ధిదారులు, స్టాంపు వెండర్లు, డాక్యుమెంట్ రైటర్లు, బాపులపాడు మండల ప్రజాప్రతినిధులతో ఒక అవగాహనా సదస్సు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

కేన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : మణిపాల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నగరంలోని పివిపి మాల్‌లో కేన్సర్ డే స్పెషల్ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ కేన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణా రెడ్డి కేన్సర్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తమ జీవిత అనుభవాలు పంచుకుని, ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. కేన్సర్‌పై అవగాహన కల్పించేలా సైన్ బోర్డ్‌లను ఏర్పాటు చేసి, కేన్సర్‌తో పోరాడుతున్నవారికి మానసిక ధైర్యం ఇచ్చే సందేశాలు రాసేలా సందర్శకులను ప్రోత్సహించారు. సందర్శకులు తమ సందేశాలను రాసి సైన్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కృష్ణారెడ్డి, డైరెక్టర్, మెడికల్ ఆంకాలజిస్టు, బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ ధర్మేంద్ర కుమార్ వి హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్, సర్జికల్ ఆంకాలజిస్టు, రోబోటిక్ సర్జన్ డాక్టర్ రామకృష్ణ వి కన్సల్టెంట్, రేడియేషన్ ఆంకాలజిస్టు డాక్టర్ దినేష్ రెడ్డి సర్జికల్ ఆంకాలజిస్టు డాక్టర్ ప్రణీత్ మెడికల్ ఆంకాలజిస్టు, కేన్సర్‌పై అవగాహన పెంచేలా మాట్లాడుతూ, మణిపాల్ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్న అత్యాధునిక చికిత్సా పద్ధతులు, రోగులకిచ్చే ప్రత్యేక సంరక్షణ గురించి వివరించారు.

కరాటేలో సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తిరువూరు : జాతీయస్థాయి కరాటే పోటీల్లో తిరువూరు సిద్ధార్థ క్రియేటివ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యా ర్థుల ప్రతిభ కనబర్చారు. జాతీయ స్థాయి షోటోకాన్ కరాటే అండ్ కుంగ్-పు ఛాంపియన్షిప్ 2025 సైదులు కరాటే స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో తమ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ చక్రపాణి తెలిపారు. కట్టా విభాగంలో ఆచంటి దూహిత, షేక్ తంజీలా, పామర్తి షర్మిష్ట, పామర్తి యషిక, జోరిగా చిహ్నిత, లకావత్ మధుప్రియ ప్రథమ స్థానంలో, గుట్ల స్వాని, శశి అభిలాష ద్వితీయ స్థానంలో గెలుపొందినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో సోమవారం ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు విజేతలను, సీనియర్ కోచ్ రేవంత్ కుమార్‌లను అభినందించారు.

నావికాదళం కెరీర్‌పై అమెజాన్ అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :
నావికాదళం అందులో కెరీర్ అవకాశాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అమెజాన్ సంస్థ ప్రతినిధి కె.ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. అమెజాన్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాల్లో భాగంగా సైనిక అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సైనిక అవకాశాలపై, నావికాదళం ఏవిధంగా ప్రవేశించాలి విద్యార్థులు ఏ విధంగా ముందుకు వెళ్లాలో తెలియచేసినట్లు చెప్పారు.

పకడ్బందీగా రీ సర్వే చేయాలి : కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - మైలవరం : రైతులకు సంబంధించిన పొలాల్లో చేస్తున్న రీ సర్వేలో ఎక్కడా ఫిర్యాదులు రాకూడదని పకడ్బందీగా రీ సర్వేను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. మండలంలోని చంద్రగూడెం పంచాయతీ ఎస్సీ కాలనీ సమీపంలోని ఈ సర్వే చేసిన పొలాలను సోమవారం సాయంత్రం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను రీ సర్వే గురించి అడగ్గా రైతులు తమకు ఏమీ తెలియదని సమాధానం చెప్పడంతో కలెక్టర్ అవాక్కయ్యారు. అక్కడే ఉన్న అధికారులను రైతులకు రీ సర్వే గురించి ముందుగా ఎందుకు తెలియజేయలేదని, రీ సర్వే గురించి పూర్తిగా ఎందుకు అవగాహన కల్పించలేదని ప్రశ్నించారు. రైతుల సమక్షంలోనే రీ సర్వే చేయాలని ఈ వివరాలన్నీ రైతులకు తెలియజేయాలని అధికారులను మందలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గతంలో చేసిన సర్వే వల్ల ఫిర్యాదులు వస్తున్నాయని అలా ఫిర్యాదులు వచ్చిన చోట రీ సర్వే చేస్తున్నామని అన్నారు. చందర్లపాడులో ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. గతంలో గొలుసుల సహాయంతో సర్వే చేసేవారని ప్రస్తుతం టెక్నాలజీ ఉపయోగించి రోవర్ సహాయంతో సర్వే చేస్తున్నామని అన్నారు. రైతులు తమ పొలాలను సర్వే చేయించుకోవాలంటే ఖర్చుతో కూడుకున్నదని ప్రస్తుతం ఖర్చుతో పనిలేకుండా ప్రభుత్వమే రీ సర్వే చేస్తుందని ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం ఎ.కొండూరు వెళ్తుండగా మార్గమధ్యంలో ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. రహదారి పైనే చెత్తాచెదారం పడ వేస్తున్నారని, వీధిలైట్లు, వెలగడం లేదని, రహదారులు, డ్రైనేజీ లేవని, ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని, గతంలో అటవీ భూములకు పట్టాలిచ్చారని ఆ భూముల లోకివెళ్తుంటే కేసులు పెడుతున్నారని, బెదిరిస్తున్నారని కలెక్టర్ వద్ద వాపోయారు. సానుకూలంగా సమస్యలను విన్న కలెక్టర్ సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అబ్దుల్ దరియా, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రీ సర్వే చేసిన పొలాలను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

స్పోర్ట్స్ మీట్ విజేతలుగా 'క్రాంతి' విద్యార్థులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : విజయవాడ అజిత్‌సింగ్ నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ అండ్ ట్యుటోరియల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్‌లో మండల విద్యార్థులు అత్యధిక బహుమతులు సాధించారని కరెస్పాండెంట్ వెనిగళ్ళ మురళీ మోహన్ అన్నారు. క్రాంతి కవులూరు విద్యార్థులు విన్నర్స్ ఛాంపియన్షిప్‌ని, క్రాంతి కొండపల్లి విద్యార్థులు రన్నర్స్ ఛాంపియన్షిప్‌ను సాధించారని అన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులను కేవలం చదువులో మాత్రమే కాకుండా శారీరక, మానసిక పోటీల్లోనూ ముందుండేలా చేయడమే తమ లక్ష్యమన్నారు. దానికి నిరంతరం విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నామన్నారు. దీనిలో భాగంగానే ప్రతి శనివారం ఒక పూట పోటీలను నిర్వహించడం వారిలో గెలుపొందిన విద్యార్థులకు సంవత్సరం చివరిలో అవార్డ్స్ డే ఫంక్షన్ నిర్వహించి ప్రతి సంవత్సరం బహుమతులు అందజేస్తున్నామన్నారు. తర్ఫీదు ఇవ్వడం వల్ల ఎక్కడ ఏ పోటీలకు వెళ్లిన తమ విద్యార్థులు ముందుంటున్నారన్నారు. విజయవాడ, మంగళగిరి, తాడేపల్లి, గొల్లపూడి, ఇబ్రహీంపట్నం, జి.కొండూరు అన్ని ప్రాంతాల్లోని ప్రైవేటు పాఠశాలలకు నిర్వహించే ఈ పోటీల్లో ఎక్కువ బహుమతులు సాధించిన వారికి ఛాంపియన్షిప్స్‌ని ఇస్తారన్నారు.

ఈ సందర్భంగా విజేతలకు జరిగిన అభినందన సభలో మండల విద్యాశాఖ అధికారి చెరుకూరి పుష్పలత, జి.కొండూరు మండలం విద్యాశాఖ అధికారి పజ్జూరి వెంకట నరసింహారావు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలను చదువులోనే కాకుండా వివిధ రంగాల్లో ముందు ఉంచడానికి ప్రయత్నిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ఉపాధ్యాయులను అభినందించారు పిల్లలు మొబైల్ ఫోన్లకు, టివిలకు దూరంగా ఉండి ఇటువంటి శారీరక మానసిక వికాసాన్ని కలిగించే పోటీల్లో పాల్గొనాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారులకు పాఠశాల యాజమాన్యం సత్కరించారు.

శారద స్కూల్లో సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : గాంధీనగర్‌లోని శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలోని 'శారద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్'లో సోమవారం ఉచిత సామూహిక అక్షరాభ్యాసం జరిగింది. శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కుందా అర్చన ఆధ్వర్యంలో 125 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ప్రతి సంవత్సరం వసంత పంచమి సందర్భంగా ఉచిత అక్షరాభ్యాసం, చిన్నారులకు పలక, పుస్తకాలు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. శారద ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి కుందా రామ నారాయణ, స్కూల్ ప్రిన్సిపాల్ ఎ. ఎల్. ఎన్. మూర్తి, స్కూల్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తొలి పీడియాట్రిక్ బోన్ టాన్స్‌ప్లాంట్ విజయవంతం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ :
కానూరులో ఉన్న అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఏఓఐ) తమ తొలి పీడియాట్రిక్ బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు సీటీఎస్ఐ దక్షిణాసియా సీఎవో హరీష్ త్రివేది, ఎఒఐ ఆంధ్రప్రదేశ్ రీజియన్ ఆర్ ఎంసీవోవో మహేంద్ర రెడ్డి తెలిపారు. ఇది ఈ ప్రాంతంలో అధునాతన కేన్సర్ సంరక్షణలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. హాడ్జికిన్స్ లింఫోమాతో బాధపడుతున్న పి.ఉదయ్ వికాస్ అనే 12 ఏళ్ల బాలుడికి ఈ మార్పిడిని నిర్వహించారు. మెడ వాపు సమస్యతో వచ్చిన ఉదయ్‌కి హాడ్జికిన్స్ లింఫోమా ఉన్నట్లు నిర్ధారణయింది. ఇది శోషరస వ్యవస్థను ప్రభావితం చేసే ఒక రకమైన కేన్సర్ అన్నారు. మూడు సైకిల్స్ కీమోథెరపీని చేసిన తర్వాత, ఈ బాలునికి ఎముక మజ్జ మార్పిడి జరిగిందన్నారు. ఇప్పుడు మంచి ఆరోగ్యంతో ఉన్నాడన్నారు. కానూరులో ఎఒఐలో క్రమం తప్పకుండా అతను పరీక్షలు చేయించుకుంటు న్నాడరన్నారు. ఎఒఐ మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ సాయికృష్ణ కొల్లూరు ఈ కేసు గురించి మాట్లాడుతూ, ఈ ప్రక్రియ విజయం తమ నైపుణ్యం, అధునాతన మౌలిక సదుపాయాలు, మా రోగి స్థిరత్వానికి నిదర్శనమన్నారు.

అండర్ - 14 చెస్ టోర్నీలో నారాయణ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఆంధ్రప్రదేశ్ ఓపెన్ చెస్ చాంపియన్ షిప్ పోటీల్లో రెడ్డిగూడెం నారాయణ హైస్కూల్ విద్యార్థి కొండపర్తి అభి తన ప్రతిభను చూపాడు. విజయవాడ చెస్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఈ పోటీల్లో ఏడు పాయింట్లకు గానూ నాలుగు పాయింట్లు సాధించి మూడో స్థానంలో నిలిచాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు.రాధాకృష్ణరెడ్డి తెలిపారు. మంచి ప్రతిభ చూపిన విద్యార్థిని పిఇటి రాంబాబు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో ఆర్టీసీ డిపో గ్రౌండ్‌లో జగ్గయ్యపేట క్రికెట్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగ్గయ్యపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటును స్థానిక నేతలతో కలిసి సోమవారం ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు, దొంతు చిన్న, శ్రీరాం చిన్నబాబు, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ క్రీడల వల్ల స్నేహ సంబంధాలు పెరుగుతాయని తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్స్ సంగెపు బుజ్జిబాబు, క్రికెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ భారత టాకీస్ నుండి గాంధీ సెంటర్ వరకు పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ వై.వి.ఎల్.నాయుడు హెచ్చరించారు. సోమవారం సిఐ పట్టణంలో రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఎస్ఐ అభిమన్య, ట్రాఫిక్, సిబ్బందితో కలిసి నడుచుకుంటూ తిరుగుతూ ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తున్న వాహనదారులకు హెచ్చరికలు చేశారు. తోపుడు బండ్లు రోడ్ల మీద పెట్టి వ్యాపారాలు చేస్తూ ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.